# TAM పత్రిక

JULY 2017 VOLUME: 1 ISSUE: 9

# వినాయక చవితి శుభాకాంక్షలతో





జనని 6

అలాంటి అమ్మాయి 12

తల్లిప్రేమ 20

స్వర్గం 27

## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

www.tamaryland.org

# ADVISORY BOARD


Dr. Yadla Hema Prasad


Dr. Narisetti Innaiah


Mr. J Subbarayudu


Smt. Rajashree Pakala


Mr. Meer Abdullah

# BOARD OF DIRECTORS


Venkat Yarram - Chairman


Suresh Geda


Archana Kathi


Sri Chaparala - Secretary


Ramki Komakula


Venkat Naraharisetty


Suma Donga


Jgadish Ganapathinedi

# EXECUTIVE COMMITTEE


Subbu Sista - President


Srinivas Kukatla
Founder/Previous President


Anitha Muthoju
Vice President



Srini Samineni
Convener


Murali Batchu
General Secretary


Venkat Kukatla
Jt. Secretary


Srini Dama
Treasurer


Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

**July- 2017**


ప్రధాన సంపాదకులు

Editor in Chief

**రాజశేఖర్ చెరుకూరి**

నిర్వాహక సంపాదకులు

**శ్రీనివాసరావు దామా**



The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.



TAM Patrika
Telugu Association of Maryland
Phone: 410-562-1874
tampatrika@tamaryland.org


## ... విషయ సూచిక ...


| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 4 |
| సంపాదకీయం | 5 |
| జనని (కథ) | 6 |
| అలాంటి అమ్మాయి (కథ) | 12 |
| తల్లి ప్రేమ (కథ) | 20 |
| దీపం కింద చీకటి | 23 |
| స్వర్గం (కథ) | 27 |
| సంతోషం | 35 |
| TAM వంటిల్లు | 39 |
| అమ్మ - కవిత | 42 |
| TAM Crossword | 43 |

**Subbu Sista**
President
**Srinivas Kukatla**
Founder/Previous President
**Anitha Muthoju**
Vice President
**Srinivas Samineni**
Convener
**Murali Batchu**
General Secretary
**Venkat Kukatla**
Jt. Secretary
**Srinivas Dama**
Treasurer
**Kiran Velivelli**
Jt. Treasurer
**Rajasekhar Cherukuri**
Chair - TAM Patrika
**G. Rakesh Madhav**
Chair - Cultural
**Rajasekhar Yaramala**
Chair - By-Laws
**Bhagath Yarlagadda**
Chair - Food Committee
**Kondal Nookala**
Chair - Community Services
**Srujana Nadella**
Chair - Decoration/Stage
**Kalyani SunkiReddy**
Chair - Event Management
**Kotla Tippareddy**
Chair - Sports
**Vamshi Reddy Ingu**
Chair - Public Relations
**Vijay Aluru**
Chair - Awards Committee
**Prasad Cherekar**
Chair - Social Media
**Kiran Talluri**
Chair - Election Committee
**Sujatha**
Chair - Holiday Camp
**Janaki**
Chair - Immigration
**Sombabu Mullapudi**
Chair - Membership
**Udaya Mugada**
Chair - Publicity/Marketing

# Telugu Association of Maryland

## మేరీలాండ్ తెలుగు సంఘం

## అధ్యక్షుని సందేశం



"ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని ... నిలుపరా నీ జాతి నిండు గౌరవమును.." అన్న గురజాడ వారి అక్షర లక్షలను స్ఫూర్తిగా తీసుకుని వివిధ రంగాల్లో మేరీలాండ్ లో స్థిరపడిన తెలుగు వారందరికీ అండదండగా నిలిచి రాబోయే రోజుల్లో TAM నిర్వహించబోయే సాంస్కృతిక, క్రీడ మరియు వినోదపరమైన కార్యక్రమాలకు తెలుగు వారందరూ ప్రాంతీయ విభేదాలకు అతీతంగా, తెలుగు జాతి ఐక్యతే ప్రధాన ధ్యేయంగా తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

TAM సంస్థకు సారధ్యం వహించే అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా TAM మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉప్పెనలాంటి ఉత్సాహంతో ఉద్యమమై నడిచే మా TAM సభ్యుల సహాయ సహకారాలతో, ధృఢమైన ఆత్మ విశ్వాసంతో, అత్యంత విధేయతతో, నా తోటి కార్య నిర్వాహక సభ్యులతో ఈ సంస్థని ముందుకు తీసుకెళ్ళటానికి మనసా వాచా కట్టుబడి పనిచేస్తానని వాగ్దానం చేస్తున్నాను. చేయి చేయి కలిపి, తెలుగు ప్రజలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యం గా కల TAM ప్రణాళిక దిశగా ఒక్కొక అడుగు ముందుకు వేస్తాము. ఈ కార్య సాధనలో నేను, నా తోటి సభ్యులు అత్యంత పారదర్శకంగా పనిచేస్తామని, సంఘంలోని వారందరికీ జవాబుదారీగా వ్యవహరిస్తామని మనస్ఫూర్థిగా తెలియజేస్తున్నాను. తెలుగుదనాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి, TAM సంస్థని మరింత ముందుకు తీసుకెళ్ళే సదుద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా మేరీలాండ్ తెలుగు మిత్రులకు ఆహ్వానం పలుకుతున్నాను.

తెలుగు సాంస్కృతిక సంస్థ కున్న అనుబంధాన్ని మరియు నా శక్తి సామర్ధ్యాలను దృష్టిలో పెట్టుకుని నాకు అందించిన ఈ బాధ్యతను అందరూ మెచ్చేలా సమర్ధవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తూ, మీ సూచనలతో తెలుగు వారి ఆశయాలకు మెరుగులు దిద్ది, తెలుగు వారందరినీ ఒక వసుధైక కుటుంబంగా నిలపడానికి, TAM సంస్థను మరింత పటిష్ట పరచడానికి మీ సహాయ సహకారాలు ఆశిస్తున్నాను..

కదలి రండి, కలిసి రండి TAM ఆశయ సాధనలో భాగం కండి !! జై భారత్ !!



**మీ భవదీయుడు..సుబ్బు శిష్ఠ**

**President - మేరీలాండ్ తెలుగు సంఘం**

## సంపాదకీయం

# దేముడువాడు ఉన్నడా



అసలు దేవుడు ఉన్నాడా? మానవుడు పుట్టిన దగ్గరి నుండి ఉద్భవించిన ప్రశ్నల్లో కల్లా అత్యంత ప్రాచీనమైన ప్రశ్న బహుశా ఇదే కావొచ్చు. కానీ సమాధానం మాత్రం దొరకలేదు. అసలు దేవుడు ఉంటే ఈ బాధలు, పేదరికం, అలజడి, తారతమ్యాలు, వర్ణభేదాలు వగైరా వగైరా ఎందుకు ఉన్నాయి అని కొందరి సందేహం. దానికి సమాధానంగా.. “అది వారి పూర్వ జన్మ సుకృతం” అని కొందరి పెద్దల ఉవాచ! శివుడి ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదంటారు..మరి పూర్వ జన్మలో వారి చేత తప్పులు చేయించింది ఎవరు? అప్పుడు దేవుడు లేడా? ఉంటే అప్పుడు తప్పులు జరగడానికి కారణం ఎవరు? మొదటి జన్మ మనుషులకు వదిలేసి...వాళ్ళ క్రియలను బట్టి రెండో జన్మ నుంచి దేవుడు కార్యరూపం లోకి వస్తాడా? ఏమో ఎవరికి తెలుసు దీనికి సమాధానం...ఆ దేవుడికే తెలియాలి...అరే నేను ఇప్పుడే మళ్ళీ దేవుడిని తలుచుకున్నానే...అంటే నాకు తెలియకుండానే నా మనసు దేవుడిని అంగీకరించిందా?

ఎంత గొప్ప మనిషి అయినా అన్నీ తాను అనుకున్నట్లు చెయ్యలేడు. కుటుంబం, సమాజం, ఉద్యోగ బాధ్యతలు మొదలైనవి తోడయ్యి తాను కల్లో కూడా ఊహించని పరిణామాలు ఎదుర్కోవడం చాలా సాధారణంగా జరిగే ప్రక్రియ. మనిషి తనకి కష్టాలు వచ్చినప్పుడు, అనుకోని ఇబ్బందులు ఎదురయినప్పుడు...తన కంటే బలవంతుడి తోడును, ప్రేమను, స్నేహాన్ని ఆశిస్తాడు. అదే చాలా మంది విషయంలో దేవుడికి అర్థం. మన భారాలు అన్నీ తమ మీద వేసుకోవడానికి ఎవరు ముందుకు వస్తారు? అందుకే మనిషే ముందుకు వెళ్ళి దేవుడి మెడలో కష్టాల హారం వేసి భారం దించుకుంటాడు. మరి నిజంగా దేవుడు కష్టాలు తీరుస్తాడా? తీర్చకపోవచ్చు. కానీ మనిషికి వచ్చే సగం కష్టాలు ధైర్యంగా ఉంటే చాలు...కాలంతో పాటు సమసిపోయేవే...ఆ ధైర్యాన్ని ఆ దేవుడు ఇస్తాడేమో. అందుకే మనిషి నిశ్చింతగా కష్టాలను దేవుడి ఖాతాలో వేసి బదులుగా తన ఖాతాలో ప్రశాంతతను పొందుతాడు.

అయినా పెంచి పోషించి ప్రేమను పంచే తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పే గురువులు, షరతులు లేని ఆప్యాయతను పంచే స్నేహితులు, మంచి చెడు వ్యత్యాసాలను నేర్పే సమాజం..ఈ భాండాగారాలు మనకున్న ఎన్నో సమస్యలు తీరుస్తాయి...వీరు కూడా తీర్చలేని సమస్యలుంటే బండ రాయికి అండ కోసం దండ వెయ్యడమే...

మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# జనని

-రవి కొప్పరపు



**జీన్** థెరపీ...జన్యు చికిత్స. అంటే, ఎవరి జన్యువులో నైనా లోపం ఉంటే, దాన్ని సరిదిద్దడం. జన్యువులు ఏ ప్రాణికైనా కీలకం. జన్యువులలో ఉండే కొద్ది తేడాలే శారీరిక స్వభావాలకు మూలం. కొందరు పొట్టిగా, పొడుగ్గా, సన్నగా, అందంగా, మందంగా ఇలా ఎన్నో తేడాలు. ఈ చికిత్స ఈ మధ్యనే మొదలయ్యింది. ముందర వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులని తగ్గించడానికి మొదలు పెట్టారు. లోపం ఉన్న జన్యువుని సరి చెయ్యడం, కుదరకపోతే దాని స్థానంలో ఆరోగ్యవంతమైన జన్యువుని ప్రవేశపెట్టడం పద్ధతి. కాలక్రమేణా ఈ చికిత్స మూలంగా చాలమంది ప్రాణాలు నిలబడ్డాయి.

అంతటిటో ఆగిపోయుంటే మన కథ ఇంత వరకు వచ్చేది కాదు. జన్యు చికిత్సలో ఉన్న విశేషమేమిటంటే, లోపం ఉన్న జన్యువులనే కాదు, లోపం లేని వాటికి కూడా 'చికిత్స' చెయ్యచ్చు. లోపం లేని వాటికి చికిత్సేంటి అంటారా? మీకు కొన్ని లోపం లేదనిపించచ్చు. మిగతా వాళ్ళకు అలా అనిపించాలని లేదు కదా? పక్కన వాడి దగ్గర ఉన్నది మన దగ్గర లేకపోతే, అది మన లోపంగా కనపడుతుంది. అందంగా ఉన్నవాళ్ళని చూస్తే అందవిహీనులకి లోపం కనపడుతుంది. ఉన్నవాడిని చూస్తే, లేని వాడికి బోల్డన్ని లోపాలు కనిపిస్తాయి. ఈర్ష్య సహజం. ఉన్నవాడికి కూడా, అన్నీ వున్నా ఇంకా లోపాలు కనపడతాయి. అన్నీ వున్నా అందంగా లేమనో; అందం, స్థాయి, స్థోమత ఉన్నా తమ పిల్లలకి, ఇంకా చెప్పాలంటే తమ వంశం ఇలాగే సాగాలని, అధికారం చెలాయించాలని, ఇంకా హోదా పెంచుకోవాలని, అందరికంటే చురుకుగా వుండాలని...ఇలా ఎన్నెన్నో. మరి దీనికి, జన్యు చికిత్సకి ఏంటి సంబంధం అంటారా?

ముందర మనం అనుకున్నట్లు, జన్యువులు మన రూపాన్ని నిర్దేశిస్తాయి. కాబట్టి, కొంచెం సరి చేస్తే మనకు కావలసిన రూపాన్ని తయారుచెయ్యచ్చు. మీకు అందమైన పిల్లలు కావాలా? సమస్య లేదు. బలమైన పిల్లలు? సరే. తెలివైన వాళ్ళు?...తెలివి రూపానికి సంబంధించింది కాదు. కాని ఇక్కడే శాస్త్రవేత్తలు ముందడుగు వేశారు. ఏ జన్యువులు సరి చేస్తే మెదడు చురుగ్గా పని చేస్తుందో కనిపెట్టారు. ఇప్పుడు తెలివి కల పిల్లలు కూడా కనచ్చు. ఎంత తెలివి కావాలి? ఏమో..ఎంత తెలివి అని ఎవరికీ తెలియదు. చిన్న చిన్న ప్రాణుల మీద ప్రయోగాలు చేసి, తెలివి పెరుగుతుందని మాత్రం కనుక్కున్నారు. కొన్ని ప్రాణులు రాయడం, చదవడం కూడా మొదలెట్టాయి.

ఇహ ఇక్కడ నుంచి మొదలయ్యింది విపరీతమైన పోటీ. అందరూ తమ పిల్లలు మాత్రమే తెలివి కల వాళ్ళు అవ్వాలని ఉబలాటం. ఎవరికి మాత్రం ఉండదు? మరి అందరి ముందు గొప్పగా చెప్పుకోవాలని, వాళ్ళు పడే కుళ్ళు చూసి ఏదో వికృతానందం పొందాలని....మనం బయటకి చెప్పకపోయినా, మనమందరం అలోచించేదే. కాని ఈ ప్రక్రియ చాలా ఖర్చు తో కూడిన పని. అత్యంత ధనవంతులకి మాత్రమే సాధ్యం. కాబట్టి, మిగతా అన్ని విషయల్లోలాగానే బాగా ఉన్నవాళ్ళకి మాత్రమే మొట్టమొదటి సారి అందుబాటులోకి వచ్చింది.

మొట్టమొదటి సారి కాబట్టి, ఇంతవరకు చిన్న ప్రాణుల్లో తప్ప తమ లాంటి వాళ్ళలో ప్రయోగం చెయ్యలేదు కాబట్టి, ఒకేసారి చాలా మందికి కాకుండా, ముందు జాగ్రత్తగా అయిదు (ఉన్నవాళ్ళ) జంటలని ఎంపిక చేశారు. ఈ ఎంపిక కూడా కేవలం ఎవరు ఖర్చు భరించగలరని మాత్రమే కాకుండా, తల్లితండ్రులు ఇద్దరూ అరోగ్యంగా ఉండీ ఎలాంటి సమస్యలు లేవని ధ్రువీకరుంచుకున్నారు. వీళ్ళకు పుట్టే పిల్లలని చిన్నతనం నుండీ పరిశీలిస్తారు. అంతా సవ్యంగా జరుగుతోందని, ఈ అయిదు జంటల పిల్లలు ఏ ఇబ్బంది లేకుండా ఎదుగుతున్నారని బాగా నమ్మకం కుదిరిన తరువాతే, మిగతా వాళ్ళకి 'చికిత్స ' మొదలు పెడతారు.

ప్రకృతి అందరి కంటే ఎన్నో రెట్లు తెలివైనది. వందల కోట్ల సంవత్సరాల పరిణామక్రమం అనుభవం వుంది. జన్యు ప్రక్రియ అంత సునాయాసం అయితే, అదీనూ మెదడు, తెలివికి సంబంధించినదైతే ఈ పాటికే అందరూ తెలివైన వాళ్ళని చేసే వుండేది. స్థూలంగా చెప్పాలంటే, మనం ఒక పడవలో వెళ్తుంటే మనం ఎవరిని నమ్ముతాం? ఎన్నో దశాబ్దాల అనుభవం వున్న నావికుడినా? లేదా, అప్పుడే పడవలోకి అడుగుపెట్టిన యువకుడినా? ఆ యువకుడు పడవని నావికుడి కంటే వేగంగా నడపగలని చెప్తే? ఆ నావికుడు నవ్వి ఊరుకుంటాడు. ప్రకృతి కూడా అలానే చిన్నగా నవ్వి ఊరుకుందేమో. ఈ చిన్ని విషయం శాస్త్రవేత్తలకి స్ఫురించలేదు.

మొదటి సమస్య గర్భంలో ఉన్నప్పుడే మొదలయ్యింది. ఈ అయిదు జంటల యువతీ-యువకులు తమ అండాన్ని, వీర్యాన్ని పరిశోధన శాలలో ఇచ్చాక, శాస్త్రవేత్తలు వాటిని కలిపేటప్పుడు వాటిలో ఉండే జన్యువుల్లో మార్పులు చేసారు. ఈ మార్పులు కూడా తెలివికి సంబంధించిందే కాకుండా, దేహ ధారుఢ్యం, సౌందర్యానికి సంబంధించిన జన్యువులలో కూడా మార్పులు చేశారు. తరువాత తల్లి గర్భంలో ప్రవేశపెట్టారు. మరి అత్యంత ధనికులు అంత ఖర్చు పెడుతున్నప్పుడు, అత్యంత ఉత్తమమైన సేవలు అందించాలి కదా. కాకపోతే, ప్రకృతి ఇలాంటివి పట్టించుకోదు. ఎవరి స్థోమత ఏమిటి అనేది అనవసరం.

మొదటి జంట యువతి గర్భంలో పెరుగుతున్న పిండం కొంతకాలం వరకు బాగానే పెరిగి, చివరికి తల సరైన ప్రమాణంలో పెరగక గర్భంలోనే పోయింది. రెండో జంట పిండం, మొదటి పిండం లాగే బాగానే పెరిగి చివరికి కొచ్చేసరికి మొదటి దానిలాగే మెదడులో సమస్యలొచ్చి బతకలేదు. మూడో జంటకి మాత్రం అంతా సవ్యంగా జరిగింది కాని, ప్రసవించిన తరువాత కొద్ది క్షణాలే బతికింది. ఇంక నాలుగు, అయిదో జంటల పిల్లలు మాత్రమే సురక్షితంగా, సంపూర్ణంగా బయటకి వచ్చి బతికారు. మొదటి ముగ్గురి పిల్లల తల్లి-తండ్రులు చాలా వేదన పడ్డారు. శాస్త్రవేత్తలు కూడా ఏవో కొన్ని ఇబ్బందులు వుంటాయని అనుకున్నారు కాని, ఇలా అవుతుందని అనుకోలేదు. కనీసం నాలుగు, అయిదు జంటల పిల్లలైనా బతికారు కదా అనే తృప్తి మాత్రం మిగిలింది.

ఈ సంఘటనల వల్ల మరే కొత్త జంటలని ఎంపిక చెయ్యలేదు. అసలు ముందు ఈ బతికిన పిల్లల సంరక్షణ చూడాలి. వాళ్ళు ఎలా ఎదుగుతున్నారో పరిశీలించాలి. ధనికుల పిల్లలు కాబట్టి, మళ్ళీ ఇలాంటి ప్రయోగం చెయ్యడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు, దానికి అవసరమైన వనరులు కూడా తగ్గి పోయాయి. ఇప్పుడు కేవలం పిల్లల బాగోగులు చూడడానికి అవసరమైన నిధులు మాత్రమే వున్నాయి. కొత్త పరిశోధనలు చెయ్యడానికి ఇంకా చాలా కాలం పట్టచ్చు. అసలు ముందు ఈ బతికిన పిల్లలు ఎలా తయారవ్వుతారో చూడాలి.

పిల్లలు చిన్నపటి నుంచే ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నారు. వాళ్ళకు అవసరమైనవన్నీ అందుబాట్లో ఉంచారు. ఏవో చిన్న రోగాలు అందరి పిల్లల మాదిరిగానే వచ్చాయి కాని, అంతా బాగానే జరుగుతోంది. మొదట్లో పెద్ద తేడా తెలియక పోయినా, పెరిగే కొద్దీ ఇద్దరిలో తేడా తెలుస్తోంది. ఇదేదో మామూలుగా పిల్లలలో ఉన్న తేడా కాదు. శాస్త్రవేత్తలకి ఏదో అనుమానం. కొంత కాలం పెరిగిన తరువాత, పరీక్ష చేద్దామని ఇద్దరి పిల్లలని తీసుకొచ్చారు పరిశోధనాశాలలోకి. అప్పటికే పిల్లలు పరిగెత్తడం మొదలు పెట్టారు.

పరీక్షలో పిల్లలకి కొన్ని వస్తువులు ఇచ్చారు. వాళ్ళు వాటిని ఎలా పేర్చాలో నేర్చుకోవాలి. నాలుగో జంట పిల్ల అందరి వైపు నవ్వుతూ చూసిందే తప్ప, ఏమీ చెయ్యలేదు. అయిదో జంట పిల్ల చక చకా అన్నీ పేర్చి చుట్టూ చూసింది...ఇంకా ఏమైనా వున్నాయా అని. అందరూ మొహాలు చూసుకున్నారు. ఈ పరీక్ష ఇంత త్వరగా ఆ వయస్సులో ఏ పిల్లల్లూ చెయ్యలేదు. తరువాత ఇచ్చిన పరీక్షల్లో కూడా అయిదో జంట పిల్ల అనూహ్యమైన మేధస్సు చూపించింది. శాస్త్రవేత్తలు పరీక్షని కఠినతరం చేస్తూ వెళ్ళారు. ఒక స్థాయి వచ్చాక ఆ పిల్ల చెయ్యలేదు. పిల్ల అలిసి పోయిందేమోననో, లేక ఇంక తెలియలేక ఆగిపోయిందేమోననో అనుకున్నారు. పరీక్ష ఆపి బయటకి తీసుకొచ్చారు. చాలా కష్టమైంది కదా, చెయ్యకపోయినా పరవాలేదు అని సముదాయించారు. ఆ పిల్ల మాత్రం వేరే ఏదైనా చెయ్యాలని మారాం చేసింది. మరి ఇందాక పరీక్ష ఎందుకు చెయ్యలేదని అడిగితే, అది విసుగొచ్చిందని, దాని తరువాత పరీక్ష ఎలా వుంటుందో కూడా తెలుసని, అందుకే చెయ్యలేదని చెప్పింది. ఆశ్చర్యపోయిన శాస్త్రవేత్తలు తరువాత పరీక్షలేమిటి అనడిగారు. అ పిల్ల వివరంగా చెప్పింది. అవి సరిగ్గా వాళ్ళు ఇచ్చే పరీక్షలే...అంటే, ఇచ్చింది చెయ్యడమే కాకుండా తరువాత వచ్చేవి కూడా ఎలా ఉంటాయో తర్కించింది. తర్కించడమే కాదు, వాటి పరిష్కారం కూడా చెప్పింది. ఇదంతా కేవలం క్షణాల్లో...

నాలుగో జంట పిల్ల మాత్రం ఇంకా నవ్వుతూనే ఇచ్చిన పరీక్షలతో ఆడుకుంటోంది. అందరికీ తేడా అర్థం అయ్యింది. వచ్చిన అయిదు జంటలలో, అయిదో జంట పిల్ల మీద మాత్రమే జన్యు 'చికిత్స ' పని చేసింది. ఎందుకు ఆ పిల్ల మీద మాత్రమే పని చేసిందో ఎవరికీ అర్థం కాలేదు. కాని ఈ పిల్ల అద్భుతమైన ప్రతిభ చూపిస్తోంది. తెలివిలోనే కాకుండా, రూపం, దేహధారుఢ్యంలో కూడా ఇప్పటి వరకు పుట్టిన పిల్లల కంటే స్పష్టమైన వ్యత్యాసాలు కనపడుతున్నాయి. వ్యత్యాసం అనడం కంటే, అపూర్వం అనడమే సరైన పదం. ఇది చూసి ఆ పాప తల్లితండ్రులు (అయిదో జంట) చాలా ఆనందించారు. నాలుగో జంట పిల్ల మాత్రం మామూలు పిల్ల లాగే తయారయ్యింది. తెలివి లో, రూపంలో, బలంలో మిగతా పిల్లల కంటే కాస్త ఎక్కువగానే వున్నా, అయిదో జంట పిల్లతో అస్సలు పోలికలే లేవు. జన్యు చికిత్స అంతగా పని చెయ్యలేదు ఆ పాప మీద.

పిల్లలు పెరిగి పెద్దవాళ్ళవుతున్నారు. పెరగడం అనే పదం నాలుగో జంట పాపకు వర్తిస్తుందేమోకాని, అయిదో జంట పాపకు మాత్రం కాదు. శారీరకంగా ఇద్దరూ ఒకే వయస్సులాగ కనపడుతున్నా, అయిదో జంట పాప స్థాయే వేరు. యౌవన దశ దగ్గరి వయస్సు వచ్చేసరికే చాలా విషయాలు నేర్చుకుంది. మహా మహులైన శాస్త్రవేత్తల కి కూడా అర్థం కాని విషయాలు సులభంగా తనకి అర్థం అయ్యేవి. అర్థం అవ్వడమే కాకుండా, తనంతట తానే కొత్త విషయాలు కనుక్కోవడం మొదలు పెట్టింది. వైద్య, భౌతిక, రసాయన, సాంకేతిక శాస్త్రాలలో, ఇలా ఒకటేమిటి....చరిత్రలో ఇంతవరకు ఎందరో మహనీయుల పడిన శ్రమ వల్ల వచ్చిన ఫలితాలన్నీ బేరీజు వేసుకొంటే, తనొక్కతే కనిపెట్టిన విషయాలతో సమానం. తను కనిపెట్టే విషయాలని అర్థం చేసుకోవడానికి ప్రపంచంలోని మేధావులందరూ తలమునకలై వున్నారు. కాని తను ఎవ్వరి కోసం ఆగడం లేదు. తన పని తాను చేసుకోపోతోంది.

తల్లితండ్రులు తమ పిల్లకొచ్చిన పేరు ప్రఖ్యాతలు చూసి ఆనందపడ్డారు. వాళ్ళ ఆనందానికి వేరే కారణం కూడా వుంది. పిల్ల కనిపెట్టిన విషయాల వల్ల వచ్చే పేరుతో పాటు, సంపద కూడా కుప్పలు తెప్పలుగా వచ్చి పడింది. అసలే బాగా వున్న వాళ్ళు. ఇంకా పెరిగింది. ప్రపంచంలో వాళ్ళే అత్యంత సంపన్నులేమో? ఆ సంపదతో, అధికారంలో వున్నవాళ్ళతో చనువు పెరిగింది. బెల్లం చుట్టూ ఈగలుంటాయి కదా. పిల్ల తెలివితేటలు అందరినీ అబ్బుర పరిచినా, అధికారంలో వున్నవాళ్ళు జాగ్రత్తగా గమనిస్తున్నారు. తన తెలివితేటలు విశేషమైన వేగంతో విస్తరిస్తోంది. అధికారంలో వున్నవాళ్ళు, తమకంటే ఎక్కువ శక్తి వున్న వాళ్ళని నమ్మరు. ఈ పాప ఆ దిశగా వెళ్ళడం వాళ్ళని ఆందోళన పరుస్తోంది. వాళ్ళ ఆందోళన నిజమయ్యే సమయం దగ్గర పడింది.

పిల్లకి యుక్త వయస్సు వచ్చేసరికి చూపు తిప్పుకోలేని సౌందర్యవతి అయ్యింది. బలంలో ఎంతోమందిని మట్టికరిపిస్తుంది.....ఒకేసారి. కాని తనకి వీటి మీద ఆసక్తి లేదు. తన మెదడు పరిధి ఇంకా విస్తరించుకోవచ్చని అనిపిస్తోంది. ఈ అధికారాలు, రాజకీయాలు, సంపద, కీర్తి అస్సలు పట్టించుకోలేదు. ఇవన్ని అత్యంత చిన్న విషయాలు. కాబట్టి ఈ చిన్నవాళ్ళకి వదిలేద్దాం. తను ఇంకా ఏదో చెయ్యలి. మెదడులో ఏదో ఆరాటం. ఏదో వుంది చెయ్యడానికి. అది చెయ్యాలంటే తను ఇంకా 'పెద్ద ' అవ్వాలి. ఎలా? తనకి, మిగతా ప్రపంచం చాలా నెమ్మదిగా నడుస్తున్నట్టు తోస్తోంది. తనాలోచించే వేగానికి సరిపోవట్లేదు. ఏదైనా చెయ్యాలన్నా, కావాలన్నా, తియ్యాలన్నా చాలా సమయం పడుతోంది. వీళ్ళకి మామూలేగాని, తనకు మాత్రం కాదు. వీళ్ళు వస్తువులతో పని చేస్తున్నారు. తనే నేరుగా వస్తువులతో సంబంధం పెట్టుకుంటే?

ఇక అక్కడినుంచి తన అలోచనలు అనూహ్యంగా పెరిగాయి. ఇప్పటి వరకు తనకున్న తెలివి తేటలు ఒక ఎత్తు. ఇప్పుడు వచ్చిన జ్ఞానం వేరే ఎత్తు. ఒక్కసారిగా మనస్సులో ఏవో కొత్త ద్వారలు తెరుచుకున్నాయి. వస్తువులను కేవలం తన ఆలోచనలతోనే కదిలించగలదు. ఎక్కడో కంటికి కనపడని విషయాలు చూడచ్చు, వినచ్చు. తన ఊహలతోనే కూల్చగలదు, కట్టగలదు. కాపాడగలదు కూడా. తనకు కొత్తగా వచ్చిన ఈ శక్తుల వల్ల కొందరు ఆశ్చర్యపోయారు, కొందరు భయపడ్డారు. కొందరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. తనేవీ పట్టించుకోలేదు. తన బుద్ధి విపరీతమైన వేగంతో పెరుగుతోంది....ఇంకా ఏదో ఉంది చెయ్యడానికి...ఏమిటది?

ఈ పరిణామం సహజంగా అధికారులకు, రాజకీయనాయకులకు (ఇంకా 'పెద్ద'వాళ్ళకు) కంగారు పుట్టించింది. మన మధ్య ఇన్ని అద్భుతమైన శక్తులు వున్న తను, తమ అధికారానికి, నియంత్రణకి ఎక్కడ అడ్డంపడుతుందోనని ఆందోళన. ఇంతవరకు తను ఎలాంటి ఇబ్బంది కలిగించలేదు. తాను మునుముందు కూడా అలానే వుంటుందా? లేదా శక్తులు పెరిగే కొద్దీ ప్రపంచాన్ని మొత్తం తన అధీనంలోకి తీసుకుంటుందా? పెరిగినా మనమేమి చెయ్యగలం? ఇంకా పెరిగేలోపు ఏదో ఒకటి చెయ్యాలి. తన ఉద్దేశ్యం ఏమిటో కనుక్కోవాలి. అందుకే ప్రపంచలోని దేశాల నాయకులు, అధికారుల ముందు తనని పిలిచారు. ఆ సమావేశంలో చాలా సైన్యాధిపతులు కూడా వున్నారు. బయట బందోబస్తు కూడా చాలా వుంది. తను రావడానికి ముందు ఆయుధాలతో వున్న సైనికులు పహారా కాస్తున్నారు.

తను ఇవన్నీ గమనించింది. అసలు ఇవన్నీ జరుగుతాయని ముందే తెలుసు. అయినా తనేమీ అనుకోలేదు. తెలియని విషయం మీద అనుమానం, భయం కలగడం సామాన్యమే. వాళ్ళందిరితో మాట్లాడడానికి వచ్చింది. ఆ సమావేశంలో చాలా ప్రశ్నలు అడిగారు. తను ఏమి చెయ్యాలనుకుంటున్నదని, తన వల్ల ప్రపంచానికి ప్రమాదేమేమైనా ఉందేమోనని,

అసలు తన లక్ష్యం ఏంటని అడిగారు. వాళ్ళకు హామీ ఇచ్చింది. తన వల్ల వాళ్ళకు ప్రమాదేమేమీ లేదు. తనకొచ్చిన శక్తులు సహజంగా వచ్చాయి, తనందిరికీ సహాయం చేసింది, ఇక మీదట చేస్తుంది కూడా. కాబట్టి భయమేమీ లేదు. కాని తన లక్ష్యం ఏమిటో ఇంకా తెలీదు.

తన శక్తులు ఎంత వరకు పెరుగుతాయి? ప్రశ్న..... తెలీదు, సమాధానం. ఇప్పుడు ప్రమాదమేమీ లేదంటున్నావ్, మరి ఇంకా శక్తులు పెరిగితే? హామీ ఇవ్వగలవా? తనంతట తానుగా ఎవ్వరికీ హాని చెయ్యదని, శక్తులు పెరిగే కొద్దీ ఏమవుతుందో తనకు తెలియదని చెప్పింది. ఇది సైన్యాధికారులకు నచ్చలేదు. సమావేశం అయిన తరువాత కొందరు దేశాల నాయకులను, అధికారులను కలిసి, ఇలా ప్రపంచ భవిష్యత్తుని తన మీద వదిలెయ్యడం మంచిది కాదని, సమయం మించక ముందే సమస్యని 'పరిష్కరించాలని ' ఒత్తిడి చేశారు. ప్రాణనష్టం జరుగుతుందో లేదో తెలియదు. కాని ఆ ప్రమాదం వచ్చేవరకు ఎందుకు ఆగడం? చివరకు నాయకులు ఒప్పుకున్నారు.

ముందు విషప్రయోగం జరిగింది. ఎవ్వరికీ తెలియకుండా చెయ్యచ్చు.....తనకు తప్ప. తను ముందే గమనించి, ఆ విషాన్ని తీసి దేశాధినేతలు చూపించింది. మళ్ళీ చెప్పింది, ఇలాంటివి చెయ్యడం అనవసరమని, తనెవ్వరికీ ప్రమాదం కానని చెప్పింది. కొన్ని రోజుల తరువాత హత్యాయత్నం. అది చెయ్యడానికి ఉపయోగించే ఏ ఆయుధాలు పని చెయ్యలేదు. ఒక క్షిపణి ప్రయోగించే ప్రయత్నం చేసారు. అది ప్రయోగించే ముందే ముక్కలై, మట్టిలో కలిసిపోయింది. ఈ సరికి తనకు కొత్త శక్తులు వచ్చాయి. వస్తువులనే కాకుండా, అందరి ఆలోచనలని నియంత్రించకలదు, తెలుసుకోగలదు.. ఇప్పుడు ఎవరికైనా కనీసం ఆలోచన వచ్చినా తనకు తెలిసిపోతుంది.

తనకర్థం అయ్యింది. ఈ ప్రపంచం తనకు చాలా చిన్నది. కావాలంటే తనిక్కడ ఎంతకాలమైనా ఉండచ్చు. వీళ్ళేమీ చెయ్యలేరు. కానీ వీళ్ళు తనిక్కడ ఉన్నంత కాలం ప్రశాంతంగా బతకలేరు. భయం, ఆందోళన వీళ్ళ జీవితాలని ఆక్రమిస్తుంది. అర్థం లేని హింస పెరుగుతుంది. వీళ్ళ మీద తనకి కోపం అస్సలు లేదు. చిన్న పిల్లలు తల్లిని కొడుతుంటే తల్లికి కోపం వస్తుందా? వీళ్ళని వదిలి వెళ్ళే సమయం వచ్చింది. ఇప్పుడు తనుంటే వాళ్ళ దృష్టంతా తన మీదే ఉంటుంది. వాళ్ళు పెరగాలి. చాలా సమయం పడుతుంది. ఇప్పుడు తనకి ఈ శరీరం కూడా అవసరం లేదు. తనకు మరణం లేదు. తను భూత, భవిష్యత్, వర్తమాన కాలాలన్ని ఒకేసారి చూడగలదు. ఏమైనా చెయ్యచ్చు, ఏ కాలానికైనా వెళ్ళచ్చు ఈ విశ్వంలో.

తనే ఒక విశ్వాన్ని సృష్టిస్తే?...ఒక్కసారిగా తనకర్థం ఆయింది చిన్నప్పటి నుంచి తన మెదడులో వున్న వెలితి ఏమిటో. తను దేనికోసం ఎదురు చూస్తుందో....తన స్వంత విశ్వం...అవును అదే తన లక్ష్యం. ఇంక తను బయలుదేరింది. తన చుట్టూ అత్యంత కాంతివంతమైన వెలుగు. అది పెరుగుతూనే వుంది...చుట్టూ వున్న వాళ్ళు భయంతో పారిపోయారు. ఆ వార్త అందరికీ తెలిసిపోయింది, ఏదో జరుగుతోందని. సైన్యం వెంటనే క్షిపణులు, అస్త్రాలు ప్రయోగించింది. ఏవీ పని చెయ్యట్లేదు. పుల్లల్లాగా పక్కకు పడిపోతున్నాయి అవి. మెల్లగా ఆ వెలుగు ఆకాశంలోకి వెళ్ళి, గిర గిరా తిరుగుతూ ఒక్కసారిగా వేగం అందుకొని, అనంత విశ్వం లోకి దూసుకుపోయింది.

ఒక చోట ఆ వెలుగు ఆగింది....అది ఎక్కడా అని తెలియదు. ఏ ప్రదేశమో, కాలమో, విశ్వమో తెలియదు. ఆ వెలుగు నుంచి ఒక చిన్న కాంతి రేఖ బయటకు వచ్చింది. వచ్చిన కొద్ది సేపటకి మెల్లగా కుంచించుకుపోయి, అత్యంత సూక్ష్మంగా మారి, ఒక్కసారి బద్దలయిపోయింది. అంతా కాంతివంతం...మెల్లగా వాటి నుండి నక్షత్రాలు తయారవుతున్నాయి. మిల మిల మెరుస్తున్నాయి...ఆ నక్షత్రాలన్ని సమూహంగా వచ్చి ఎన్నో రకాల గుంపులుగా తయారయ్యాయి. కొంత కాలం తరవాత, ఆ నక్షత్రాల చుట్టూ గ్రహాలు తయారయ్యాయి... ఎన్నో కోట్ల గ్రహాలు..ఎన్నో కోట్ల నక్షత్రాలు...కొన్ని గ్రహాల మీద జీవం మొదలయ్యింది...అలాంటి జీవ గ్రహాల్లో, ఒక చిన్న గ్రహం...చూడడానికి పెద్ద విశేషంగా ఏమీ లేదు..దాని మీద జీవులు పుట్టి, కొంత కాలానికి బుద్ధి జీవులయ్యారు.....మీరు వినే వుంటారు వాళ్ళ గురుంచి....తమ గ్రహాన్ని 'భూమి ' అని పిలుస్తారు...

# Our Proud Sponsors


Paradise Indian Cuisine

*Where Flavors Come First !*

*Phone us @ (410) 594 9600*

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

issi

CMMI LEVEL 3

ISO 9001:2008

ISO 27001 Certified

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# అలాంటి అమ్మాయి



-రాజశేఖర్ చెరుకూరి

"ఒరేయ్ బాలూ...వచ్చే వారం ఒంగోలు సంబంధం ఓకే చెయ్యకపొయ్యావో ఒంగో పెట్టి తంతాను. ఏదో ఒకటి చేసి ఆ అమ్మాయి చెప్పిన వాటి కన్నింటికీ సరే అని ఏడువు. ఇంట్లో నవ్వినట్లు వెర్రి నవ్వు నవ్వకు...కొంచెం ప్లెజెంట్ గా నవ్వి ఏడువ్..లేక పోతే నీ పెళ్ళి చూడకుండానే నేను వెళ్ళిపోయ్యేలా ఉన్నాను.." బామ్మ పొద్దున్నే పాడిన సుప్రభాతానికి నిద్రలేవక తప్ప లేదు నాకు.

సరేలేవే...అక్కడికి ప్రతి సారీ నువ్వు చెప్పినట్లే చేశాను కదా...అయినా "అలాంటి" అమ్మయిలు దొరికితే నేను మాత్రం ఏమి చెయ్యను? కొంపతీసి "అలాంటి" అమ్మయిలను కూడా ఓకే చెయ్యమంటావా ఏంటి ఖర్మ...అని అనుమానంగా చూశాడు బామ్మ కేసి...

బామ్మ ముఖం లో "అలాంటి" మాట విన్నా కూడా ఇదివరకంత కోపం కనపడలేదు. ఖర్మా కాలి బామ్మ కూడా ఈ విషయం లో మెత్తబడిందా ఏమిటి? అసలు నా జీవితం ఎక్కడికి పోతుంది...ఇంకా నాలుగు రోజులు ఆగితే అమ్మాయి అయితే చాలు అనుకుంటుందేమో...దేవుడా ఏమిటీ పరీక్ష...

గత కొన్ని రోజులుగా ... కాదు నెలలు, సంవత్సరాలుగా జరుగుతున్న ఈ పెళ్ళి చూపుల ప్రహసనాలు కళ్ళ ముందు...భూచక్రాల్లా బర బరా తిరిగాయి...

★ ★ ★

నా మొదటి పెళ్ళి చూపులు...భీమవరం సంబంధం...అమ్మాయి భేషుగ్గా ఉంది..."బాలూగా తంతే బూరెల గంపలో పడ్డావు రా.." అనుకున్నా..పెద్ద వాళ్ళ మధ్య మాటలు పూర్తయ్యాక..అమ్మాయితో ఒకసారి మాట్లాడొచ్చా అని చిన్నగా అడిగా బామ్మని..

నా మాటలు విన్న బామ్మ...పుసుక్కున నవ్వి...మా బడుద్ధాయ్..మీ పిల్లతో ఏదో మాట్లాడతాడటండీ...మీకేమన్నా అభ్యంతరమా...అని వాళ్ళ పెద్దలని అడిగింది..వాళ్ళు సరే అన్నాక..నన్ను, పెళ్ళి కూతురినీ ఒక గదిలోకి పంపారు...

ఒక నిముషం ఏమి మాట్లాడాలో తెలియలేదు...అసలే మొదటి పెళ్ళి చూపులు..చివరికి ధైర్యం చేసి.."మీ పేరు ఏంటండీ" అన్నాను..."తీర్థ" అంది ఆ అమ్మయి.

మీ పేరు బాగుంది అండి..మరి నా పేరు తెలుసా..అన్నాను..

తెలుసండీ...ఇందాక మీ బామ్మ చెప్పారు కదా...అంది.

మా బామ్మ చెప్పిందా...వచ్చిన దగ్గరి నుండి బామ్మ నా దగ్గరే ఉంది కదా...తనకి నా పేరు ఎప్పుడు చెప్పింది...అనుకున్నాను...

"మీ పేరు లో రెండక్షరాలే...నా పేరు లో కూడా రెండక్షరాలే"...ఏదో ఆ అమ్మయితో పులిహోర కలుపుదాం అన్నట్లు అన్నాను...

అదేంటి...మీ పేరులో నాలుగు అక్షరాలు కదా... "బ డు ద్దా య్ ..." అంది

చివ్వున తలెత్తి చూశాను ఆ అమ్మాయి వైపు...జోక్ చేస్తుందా అన్నట్లు...కానీ ఆ అమ్మాయి మొహంలో ఆ చాయలు ఏమీ కనపడటం లేదు...

ఇంతలో ఆ అమ్మాయే అడిగింది..."మీ గుంటూరు దేనికి ఫేమస్ అండీ" అని..

"కారం" తడుముకోకుండా కొంచెం కోపంగా చెప్పాను...

మా భీమవరం లో "వెటకారం" ఫేమస్ అండీ...అంది

ఇంక వస్తాను అని వడి వడిగా బయటికొచ్చేసి...అందరి కోసం వెదవ నవ్వు ఒకటి నవ్వాను...బామ్మ ని ఇక బయల్దేరదామా అన్నట్లు చూశాను...

"వెళ్ళాక మా అభిప్రాయం ఫోన్ చేసి చెప్తాం అండీ" అని బామ్మ వాళ్ళతో చెప్తుండగానే నేను బయటకి వచ్చేశా...

కార్లో కూర్చుంటూనే చెప్పాను బామ్మకి...ఈ సంబంధం మర్చిపొమ్మని..

ఇంతకీ లోపల ఏమి మాట్లాడావురా అని బామ్మ అంటున్నా వినకుండా...ఏదో పుస్తకం లో తలదూర్చి బిజీ అన్నట్లు బిల్డప్ ఇచ్చాను...అసలు లోపల జరిగింది తల్చుకుంటుంటే కోపం వస్తుంది...మనలో మన మాట...ఆ అమ్మాయిని చూస్తే భయం వేసింది...అక్కడే ఉంటే ఇంకెన్ని సెటైర్లు వేస్తుందో అని...

మర్నాడు బామ్మని అడిగాను కుతూహలంగా..."ఏమే బామ్మా వాళ్ళకి ఫోన్ చేసి చెప్పావా మనకి సంబంధం నచ్చలేదని?" అని.

నీ మొహం...నేను చేద్దాం అనుకునేలోపే వాళ్ళే చేశారు. వాళ్ళకి ఈ సంబంధం ఇష్టం లేదంట...అబ్బాయికి బొత్తిగా "సెన్సాఫ్ హ్యూమర్" లేదని వాళ్ళ అమ్మాయి చెప్పిందంట..లోపలి కెళ్ళిన రెండు నిమిషాల్లోనే ఆ అమ్మయికి అలా అనిపించడానికి నువ్వేం చేశావ్ రా...ఏంటో ఈ కాలం పిల్లలు అనుకుంటూ వెళ్ళిపోయింది...

అమ్మ భీమవరం...ఇంత మాట అందా...మరీ అంత సెన్సాఫ్ హ్యూమర్ మనకొద్దులే అని ఆ విషయం వదిలేశాను.

రెండో సంబంధం...తెనాలి దగ్గర పల్లెటూరు.

ఏర్పాట్లు అవీ భేషుగ్గా చేశారు. ఇంటి ముందు మొక్కలు, చాలా ఖాళీ స్థలం..వెళ్ళగానే కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు...చూడగానే వాతావరణం నచ్చేసింది.

అమ్మాయి వచ్చింది. లక్షణంగా ఉంది. మా బామ్మ వాళ్ళతో ఎక్కడెక్కడి వెనకటి తరాల బీరకాయ పీచు సంబంధం లాగాలని ఏదో మాట్లాడుతుంటే..పక్క నుంచి మోకాలి మీద నిమిరాను...మా బామ్మకి అర్థం అయ్యింది...

కట్ చేస్తే .. నేను, పెళ్ళి కూతురు..ఒక రూము..

హాయ్ .. హలో పలకరింపులయ్యాక...ఏమి మాట్లాడాలో తెలియట్లేదు..

ఇంతక ముందు అమ్మాయి నాకు సెన్సాఫ్ హ్యూమర్ లేదని చెప్పిందని, బామ్మ పుస్తకాలు వెతికి మరీ...వద్దు వద్దు అంటున్నా..నాకు కొన్ని జోక్స్ కూడా నేర్పించింది...వెధవది ఈ టెన్షన్లో ఒకటి కూడా గుర్తుకు రావడం లేదు..

ఇంతలో ఆ అమ్మాయి... "ఒకసారి మీతో సెల్ఫీ తీసుకోవచ్చా అండీ" అంది. కొంచెం సిగ్గుపడి "ఓకే షూర్...అన్నాను".

ఫోటో తీసి ఫోన్లో ఏదో టైప్ చేస్తుంది..."మా ఫ్రెండ్స్ కి పంపిస్తున్నాను మీకు ఓకేనా" అంది నా వైపు చూడకుండానే...

వద్దన్నా ఆగేలా లేదులే అని మనసులో అనుకుని....నా ట్రేడ్ మార్కు వెర్రి నవ్వు ఒకటి నవ్వబోయి...మా బామ్మ చెప్పిన "ప్లెజెంట్" నవ్వు గుర్తొచ్చి ఒకటి వదిలాను.

ఏదో అడగాలని అడిగింది గానీ...నా అనుమానం...అప్పటికే వాళ్ళ ఫ్రెండ్స్ కి పంపేసినట్లుంది...ఆ అమ్మాయి ఫోన్ లో యేదో మెసేజి వచ్చినట్లు ఉంది...టింగ్ టింగ్ అని మోగింది..

"మా సౌమ్యా, శిరీష కి ఫొటో నచ్చిందంట..." అంది మెసేజ్ చూసి. కొంచెం విజయ గర్వం తో కూడిన నవ్వు నవ్వబోయి...అతి కష్టం మీద "ప్లెజెంట్" నవ్వు నవ్వాను.

అంతలో మళ్ళీ...మా సుబ్బుకి నచ్చలేదంట...వాడిది మరీ క్లాస్ టేస్ట్ అంది తనే.

"సుబ్బు అంటే...సుబ్బ లక్ష్మా అండీ"...కొంచెం అనుమానంగా అడిగాను...

కాదండీ మా సుభాష్ గాడు...ఫుల్లు కామెడీ చేస్తాడు...

"అంటే మీకు బాయ్ ఫ్రెండ్స్ కూడా ఉన్నారా..." అన్నాను.

"కొంపతీసి మీకు గాళ్ ఫ్రెండ్స్ ఎవరూ లేరా.." అంది ఆ అమ్మయి ఇంకా ఆశ్చర్యంగా. ఆ అమ్మాయి హావభావాలోని భావం .."నువ్వు మగాడివేనా..." అన్నట్లు ఉందని ఇప్పటికీ నా ప్రగాఢ విశ్వాసం...

"సరే ఇంక బయటికి ఏడువు.." అన్నట్లు ఫోన్ చూసుకోవడం మొదలు పెట్టింది ఆ అమ్మాయి.

గాళ్ ఫ్రెండ్స్ లేకపోవడం...అంటే...ఇంత చులకనగా చూసింది అంటే...వామ్మో...ఈవిడ బాగా అడ్వాన్స్డ్ స్టేజిలో ఉన్నట్లు ఉంది. మనం తట్టుకోలేం అని రూములో నుంచి బయటపడ్డాను.

బామ్మ దగ్గరికి వచ్చి నా "ప్లెజెంట్" స్మైల్ ఇవ్వగానే అందులో మా బామ్మకి నా అసలైన వెర్రి నవ్వు స్పష్టంగా కనిపించింది. ఎంతయినా బామ్మ కదా...

కారులో బామ్మ కి విషయం చెప్తే, బామ్మ కూడా నా బాధ అర్థం చేసుకుని ఏమీ అనకుండా మిన్నకుంది. "అలాంటి" అమ్మాయి ఆమెకి మాత్రం ఎలా నచ్చుతుంది..

### ముచ్చటగా మూడో సారి ... కర్నూలు సంబంధం...

ఈ సారి కట్ చెయ్యకుండానే...అమ్మాయి నేను...ఒక రూములో ఉన్నాం. ఎందుకంటే నేను నవ్వక ముందే మా బామ్మ వాళ్ళని అడిగేసింది.

ఇప్పటికే కొంత అనుభవం వచ్చింది కదా...ఇంకా పడటానికి సిగ్గు పెద్దగా మిగల్లేదు.

"నా పేరు బాలు అండి" అన్నాను ఇంక టైం వేస్టు ఎందుకులే అని.

నా పేరు చెప్పగానే ఫక్కున నవ్వింది ఆ అమ్మాయి. ఈ నవ్వుకు మా బామ్మ మాత్రం నేను ఏదో పెద్ద జోకు వేసుంటానని బయట గొప్పగా చెప్పి ఉంటుంది.

"దేనికండీ నవ్వారు" అన్నాను...నా ఏడుపు మొహం బయటపడకుండా...

మీ వెనకే మా తమ్ముడి క్రికెట్ బ్యాటు ఉంది. మీ పేరు బాలు అనేసరికి నవ్వు వచ్చింది. బాలు-బ్యాటు కాంబినేషన్ బాగుంది అంది మళ్ళీ నవ్వు ఆపుకుంటూ.

"మీరు భీమవరంలో చదివారా?" అన్నాను ఏదో ఆలోచిస్తూ...

లేదు ...నా ఎడుకేషన్ అంతా ఇక్కడే. దేనికి అడిగారు? అంది..

కొంచెం ఎటకారం ఎక్కువైతేనూ...అని మనసులో అనుకుని..అబ్బే ఏమీ లేదు లెండి అన్నాను..

"మీకు అమ్మాయిలతో మాట్లాడటం పెద్ద అలవాటు లేనట్లుంది" అంది ఆ అమ్మాయే మళ్ళీ

"నువ్వు మాత్రం అబ్బాయిలతో మాట్లాడటంలో ఎక్స్పర్ట్ వని బాగా అర్థం అవుతుంది"...అని మనసులో అనుకుని..అవునండి నాకు ఎవరూ గర్ల్ ఫ్రెండ్స్ లేరు అన్నాను గర్వంగా..

"అంటే మీరు ఎవరికీ బాయ్ ఫ్రెండ్ కాలేకపోయారన్న మాట.." అంది ఆమె మళ్ళీ.

నీకు ఇలా అర్థం అయ్యిందా...ఇంకొంచెం సేపు ఉంటే నేను ఒక వెధవని అని నా చేతే చెప్పించేట్లు ఉంది..అనుకుని...ఒక నవ్వు నవ్వి బయటకి వచ్చాను...

ఈ సారి బామ్మ వైపు కూడా చూడకుండా...బయటకి బయల్దేరాను...బామ్మ అర్థం అయిన దానిలా వాళ్ళకి ఏదో చెప్పేసి నన్ను అనుసరించింది...

లోపలి నుంచి మీ ఇద్దరి నవ్వులు వినపడ్డాయ్ కదరా... మరి ఏమిటీ అంత సీరియస్సుగా బయటకి వచ్చావు?

"బామ్మా...అవి ఇద్దరి నవ్వులు కాదు...నన్ను వెర్రి వెంగళప్పను చేసి ఆ అమ్మాయి నవ్విన నవ్వులు" అని ఎలా చెప్పను? ఏమీ మాట్లాడకుండా ఉండిపోయాను.

ఇక నీకు పెళ్ళి జరిగినట్టే అన్నట్లు బామ్మ ఒక మూలుగు మూలిగింది..

నేను ఎవరికి చెప్పినా చెప్పకపోయినా నా పర్సనల్ విషయాలు ఒక్క నా చిన్ననాటి స్నేహితుడు భాను గాడితో చెప్తాను. వాడికి క్రిందటేడాదే మంచి సంబంధం కుదిరి పెళ్ళి అయ్యింది. వాళ్ళ ఇంటికి ఎప్పుడు వెళ్ళినా..ఆ అమ్మాయి నన్ను సొంత అన్నయ్య లాగా ఆదరిస్తుంది.

ముచ్చటగా మూడో సంబంధం సమర్పయామి అయ్యాక...వాడితో జరిగిన విషయాలు అన్నీ పూస గుచ్చినట్లు చెప్పి...సలహా అడిగాను...

అరేయ్ బాలు...నీ అంతగా నువ్వు అడిగితే తప్ప..ఎదుటి వాళ్ళు చెప్తే నువ్వు అస్సలు వినవు అని నాకు తెలుసు కాబట్టే నీకు ఇన్నాళ్ళూ నేను ఈ విషయంలో సలహాలు ఏమీ ఇవ్వలేదు...అన్నాడు భాను.

ఏడిశావ్ కానీ....నాకు కూడా ఒక మంచి సంబంధం చూడొచ్చు కదా...అని అడిగాను వాడిని..

మంచి సంబంధం అంటే .. ముందు నీ మనసులో గూడుకట్టుకున్న డెఫినిషన్ మార్చుకోరా...

అసలు అమ్మాయి కాస్త చనువుగా మాట్లాడితే అనుమాన పడటం...బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారంటే బెంబేలెత్తి పోవడం మానెయ్యి. నా వైఫ్ కి పెళ్ళి కాక ముందు చాలా మంది బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారు తెలుసా...ఫ్రెండ్స్ గా ఉన్న బాయిస్ అందరూ నువ్వనుకునే బాయ్ ఫ్రెండ్స్ అవ్వాలని లేదు...అన్నాడు. అంతెందుకు....తనకి వాళ్ళ సీనియర్ ప్రొపోజ్ చేస్తే..."మా ఇంట్లో వాళ్ళకి ఇష్టం అయితే ..నాకు అభ్యంతరం ఏమీ లేదు.." అందంట. కాకపోతే ఏవో కారణాల వల్ల పెద్ద వాళ్ళకు పొసగక కుదరలేదంట...ఇంకా చెప్పబోతున్న భాను గాడిని ఆపాను.

"అయితే నీకు ఇవన్నీ పెళ్ళికి ముందే చెప్పిందా..." అని అడిగాను. వాళ్ళ సీనియర్ సంగతి పెళ్ళి చూపుల్లోనే చెప్పింది. బాయ్ ఫ్రెండ్స్ గురించి పెళ్ళికి ముందే చెప్పింది. అయినా...ఇంకా చెప్పకుండా చేసుకునే వాళ్ళు...ఈ లోకంలో చాలా మంది ఉన్నారు. వాళ్ళు అందరూ సుఖంగా లేరనా నీ అభిప్రాయం?

కాలేజీ రోజుల్లో కలిసి మెలిసి తిరగటం అనేది ఈ రోజుల్లో చాలా కామన్ విషయం. ఆ మాత్రం అబ్బయిలతో కలివిడిగా ఉండకపోతే అసలు అబ్బాయిల మనస్తత్వాలు ఎలా ఉంటాయో వాళ్ళకి ఎలా తెలుస్తాయి? ఇంట్లో అన్నదమ్ములు ఉన్నా కూడా...ఇంట్లో ఉండే తీరుకు..బయట ప్రవర్తించే తీరుకి చాలా తేడా ఉంటుంది...

అబ్బాయిలకి ఆమడ దూరంగా ఉండే అమ్మాయిలందరూ గొప్ప సంస్కారులు అవ్వాలని లేదు...కలివిడిగా తిరిగే వారు చెడిపోయినట్లు కాదు. మా కొలీగ్ శ్రీధర్ విషయంలో ఇలానే జరిగింది. వాడు కూడా నీలాగే అమాయకురాలు కావాలి అని వెతికి వెతికి చేసుకున్నాడు. ఇంక చూడు...వాడు అమావాస్యకి పున్నమికి ఒకసారి పార్టీల్లో కొంచెం మందు పుచ్చుకున్నా...వాడొక తాగుబోతని పుట్టింట్లో చెప్పి నానా రభసా చేసింది. ఇంక ఇంటికి అతని స్నేహితులెవరన్నా వచ్చినా కూడా బయటకి కూడా రాదంట. వాడి బాధ చూసి నాకే జాలి వేసింది. మరి నువ్వు కూడా అప్పుడప్పుడూ మీ ఆఫీసు పార్టీల్లో తప్పక దమ్ము లాగుతావు...బీరు కొడతావుగా...బాగా ఆలోచించుకో..

ఇందు మూలంగా నేను చెప్పొచ్చేదేటంటే...ఓపెన్ గా మాట్లాడే అమ్మాయిని పెళ్ళి చేసుకోవడమే బెటర్. అమ్మాయి ఏదో జోక్ చేసిందనో, బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారనో నువ్వు రిజెక్ట్ చెయ్యాల్సిన అవసరం లేదు. అసలు నిన్ను మోసం చెయ్యాలి అనుకున్న వాళ్ళు ఈ విషయాలు నీ దగ్గర బయట పెట్టరు. ఈ విషయం తెలుసుకో... అని నాకు దాదాపుగా బ్రెయిన్ వాష్ చేశాడు భాను.

⋆ ⋆ ⋆

ఇంక బామ్మ చెప్పిన ఒంగోలు అమ్మాయిని చూడటానికెళ్ళే రోజు రానే వచ్చింది...

ఇంట్లోకి సాదరంగా అహ్వానించారు. హాల్లో కూర్చున్నాం.

బామ్మ ఎంతసేపటికీ అడగకపోయేసరికి చివరికి వాళ్ళే "అబ్బాయి అమ్మాయితో ఏమన్నా మాట్లాడతాడా అండీ.." అన్నారు.

ఆ అమ్మయి ఎవరో అన్నదని కాదు కానీ...నా పేరుకు తగ్గట్టే లోపలికి బాలు లా వెళ్ళడం...బయటకి బంతి లా రావడం విసుగొచ్చింది.

"పర్లేదండీ ఇక్కడే మాట్లాడుకుంటారు" అని చెప్పింది బామ్మ.

నేను ఎంత సేపూ మాట్లాడకుండా నీళ్ళు నములుతుంటే... "ఏదో ఒకటి మాట్లాడరా" ..అంది బామ్మ నన్ను పక్క నుంచి పొడుస్తూ...

ఇంక తప్పక..."మీ పేరు ఏంటండీ"...అన్నాను...అరిగిపోయిన టేప్ రికార్డర్ లాగా...

"నా ప్రొఫైల్ మీ పెద్ద వాళ్ళకు పంపినప్పుడు అందులో వివరాలు అన్నీ రాసి ఇచ్చామే. మీరు చూడలేదా.." అని అడిగింది ఆ అమ్మాయి.

నిజమే...ఇన్నాళ్ళూ ఎంత చచ్చు ప్రశ్న అడుగుతూ వచ్చాను...అనిపించింది...ఆ అమ్మయి పేరు శశివదన అని రాసి ఉంది అందులో.

"బాలు గారు అంటే నాకు చాలా అభిమానం.." అన్న ఆ అమ్మయి మాటలకి ఖంగుతిని ఆ అమ్మయి వైపు తలెత్తి చూశాను.

"సారీ..ఐ మీన్ ఎస్పీ బాలు గారి గురించి చెప్పాను.." అంది ఆ అమ్మాయి.

చిన్నగా నవ్వాను. నేను కూడా బాలు గారంటే చెవి కోసుకుంటాను మరి !

"బాలు అన్న పేరు కూడా నాకు చాలా ఇష్టం..." మళ్ళీ అంది ఆ అమ్మాయే.

ఈ సారి ఆ అమ్మాయి అన్న మాటలకు సూటిగా ఆమె కళ్ళల్లోకి చూడలేకపోయాను. నిజంగానే ఒక "ప్లెజెంట్" స్మైల్ మనసులో వేసుకున్నాను.

ఇంక ఉండబట్టలేక మనసులో దాచుకున్న ప్రశ్న అడిగేశాను. "మీకు బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారా..." అని.

ఒక ఇద్దరు ముగ్గురు ఉన్నారు. అప్పుడప్పుడు వాళ్ళు, నేను, ఇంకొంత మంది అమ్మాయిలు కలిసి కంబైండ్ స్టడీస్ చేస్తాం...సినిమాలకు వెళ్తాం...మా ఇంటికి కూడా అప్పుడప్పుడు భోజనానికి వస్తుంటారు. యాక్చువల్లీ ఈ పెళ్ళి చూపులు రిజల్ట్ వినడానికి నా కాల్ కోసం వెయిట్ చేస్తున్నారు కూడా... నవ్వుతూ చెప్పింది..

"ఇంకొక విషయం...ఇంతకు ముందు నాకు రెండు పెళ్ళి చూపులు జరిగాయి. వాళ్ళకి కూడా ఈ విషయాలు చెప్పాను...ఎందుకంటే నా మనస్తత్వం వాళ్ళకి నచ్చి చేసుకుంటే మంచిది కదా అని" అంది.

"మరి వాళ్ళు ఏమన్నారు?' సిగ్గులేకుండా నా కుతూహలం బయటపెట్టాను.

"ఇంటికెళ్ళి కబురు చేస్తాం అన్నారు..." నవ్వుతూ అంది.

ఒక సారి అందరి వైపు చూశాను. ముందుగా అమ్మాయి తల్లిదండ్రుల వైపు. చాలా నిర్మలంగా ఉన్నారు. వాళ్ళ అమ్మాయి బాయ్ ఫ్రెండ్స్ గురించి చెప్తుందన్న బెరుకు, ఇబ్బంది వాళ్ళలో యే మాత్రం నాకు కనిపించలేదు.

బామ్మ వైపు చూశాను. "చచ్చింది గొర్రె. ఈ సంబంధం కూడా ఫుష్ కాకీ..." అన్నట్లు ఉన్నాయి బామ్మ చూపులు...

"బామ్మా... నాకు నచ్చింది...మన తరఫు నుంచి...వోకే అని చెప్పు...." అన్నాను శశివదన కళ్ళల్లోకి చూడటానికి ప్రయత్నిస్తూ...

బామ్మ ఆశ్చర్యపోయింది...నిజమా కాదా అన్నట్లు చూసింది.."శుభస్య శీఘ్రం" అంది.

పెద్ద వాళ్ళు ఏదో మాట్లాడుకుంటున్నారు. తాంబూలాలు ఇచ్చి పుచ్చుకుంటున్నట్లు కూడా అనిపిస్తుంది...నాకు శశివదన వదనం తప్ప ఏమీ కనిపించడం లేదు..

⋆ ⋆ ⋆

బయటికి వస్తూ...భాను గాడికి మెసేజి పెట్టాను. "ఒరేయ్ నీకు చెల్లెలు దొరికింది" అని..

వెంటనే ఫోన్లో మెసేజీ వచ్చింది...భాను గాడి రెప్లై ఏమో అనుకుని చూశాను.

"హై..అయాం శశివదన ! ఇంతకీ ఒక విషయం అడగటం మర్చిపోయాను...మీకు గాళ్ ఫ్రెండ్స్ ఉన్నారా?"

"ఉంది. శశివదన అని ఒకే ఒక అమ్మాయి..." రిప్లై పెట్టాను.

ఒక స్మైలీ రెప్లై గా వచ్చింది.

కారులో తిరిగి వస్తుంటే బామ్మ అడిగింది...మొన్నటి దాకా "అలాంటి" అమ్మాయిలు వద్దన్నావు కదరా...ఇప్పుడు ఏమిటీ మార్పు? అని

ఆ అమ్మాయి "అలాంటిది...ఇలాంటిది కాదు బామ్మా...మనలో ఒకరి లాంటిదే.." అని నవ్వుతూ బామ్మను హత్తుకున్నాను.

# Our Proud Sponsors


C-HIT


- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com

# Our Proud Sponsors

UNiFY
Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**
4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National
Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

# తల్లి ప్రేమ



-సృజన పోపూరి

మధ్యాహ్నం 2:00 సమయం. స్కూలు ఆవరణ ప్రశాంతంగా ఉంది. విద్యార్థులంతా భోజన విరామంలో భోజనం చేసి మరల తరగతి గదులకు వెళ్ళి అరగంట అయ్యింది. కొన్ని చిన్న తరగతుల నుండి పిల్లలతో పాఠాలు వల్లె వేయిస్తున్న శబ్దం వినిపిస్తుంది.

అటెండెన్సు రిజిస్టరు చూసి ఆ రోజుకు క్లోజ్ చేసి ఒక రౌండు క్లాసులన్నీ చూసి వచ్చి నా సీటులో కూర్చున్నాను. ప్రధాన ఉపాధ్యాయురాలిగా ఉన్నా పిల్లలకు పాఠాలు చెప్పడంలోని తృప్తి వేరు. తరువాత నా క్లాసుకు ప్రిపేరవుతూ కూర్చున్న నాకు ఎదురు కుర్చీలో ఎవరో కూర్చున్న శబ్దానికి తలెత్తి చూశా. బుర్ఖా తొడుక్కున్న ఒక స్త్రీ .

"ఎవరమ్మా నీవు" అని అడిగాను.
"మేడం ! నమస్కారం" అన్నది ఆమె.

ఎవరన్నా విద్యార్థుల తాలూకు తల్లేమో అనుకున్న నా ఊహ నిజమే. U.K.G. చదువుతున్న రజియా తల్లినని చెప్పింది.

నాకు రెండు నెలల క్రితం రజియా U.K.G లో స్కూలులో చేరేటప్పటి సన్నివేశం చప్పున స్ఫురించింది. రజియాని తీసుకుని వాళ్ళ నాయనమ్మ, నాన్న స్కూలులో చేర్పించడానికి వచ్చారు. ప్రధాన ఉపాధ్యాయురాలిగా వారి వివరాలు కనుక్కునేటప్పుడు నాకు కొన్ని వివరాలు చెప్పడం జరిగింది. రజియా తల్లీ తండ్రీ కలిసి ఉండటం లేదు. వ్యక్తిగత కారణాలు నేను అడగలేదు. వారు చెప్పలేదు.

రజియా పక్కనే నాలుగు కిలోమీటర్ల దూరంలోనున్న ఒక గ్రామం నుండి వస్తుంది. కాంతివంతమైన ముఖం. ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటుంది. సహజంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ఎదుట ఉన్నట్లు స్నేహితుల దగ్గర ఉండరు. ఖాళీగా ఉన్న కాసేపు, ఆటల సమయంలో గ్రౌండులో కూర్చుని ఉన్నప్పుడు ఆడుకుంటున్న పిల్లల్ని పరిశీలిస్తూ ఉంటా. అది ఒక విధంగా పిల్లలు కొట్టుకోకుండా, క్రమశిక్షణ తప్పకుండా చూసుకున్నట్లు ఉంటుంది. పనిలో పని పిల్లల్ని పరిశీలనగా చూస్తే వారి హావభావాలు, పక్క పిల్లలతో మెలిగే విధానం తెలుస్తాయి. అలా నా పరిశీలనలో రజియా తోటి విద్యార్థులతో కలివిడిగా చాలా స్వేచ్ఛగా విహరించే పక్షిలా నాకు అనిపించింది.

అంతా సినిమా రీలులా నా కంటికి గుర్తుకు రాగా, సాలోచనగా ఎదుటనున్న స్త్రీ కేసి చూశాను.

"టీచర్, నేను రజియా తల్లిని" మరో మారు చెప్పింది.
"అలానా, ఏంటి చెప్పమ్మా" అన్నాను.

జలజల కన్నీళ్ళు కారాయి. నాకు ఆమె ముఖంలో ఆ కళ్ళు తప్పించి ఏమీ కనపడట్లేదు. బుర్ఖా ముఖాన్ని మొత్తం కప్పేసి కళ్ళు మాత్రం బయటకు బహిర్గతం చేస్తోంది.

"టీచర్ ఒక్కసారి లోపలకి వెళ్దాం, మీతో ముఖ్యమైన విషయం మాట్లాడాలి" అని బుర్ఖా తెర ముఖం మీద నుంచి పైకి లేపింది. చక్కటి ముఖాకృతి. తెల్లగా నిర్మలంగా ఉండి కళ్ళు మాత్రం కలువ రేకుల్లా ఎర్రగా ఉన్నాయి. ఒక 25-26 సంవత్సరాల వయసు ఉండొచ్చు. రజియా పోలికలు తేలికగా గుర్తుపట్టొచ్చు. అంత సారూప్యం ఉంది ఇద్దరిలో.

"ఎందుకమ్మా, ఏంటో విషయం చెప్పు" అన్నాను.
లేదు టీచర్, దయుంచి కొంచెం లోపలికి వెళ్దాం..మీతో మాట్లాడాలి. ఎవరన్నా నేను వచ్చిన సంగతి చెప్తే మా రజియాకి ఇబ్బంది అవుతుంది. ప్లీజ్ టీచర్ ప్లీజ్" అని బ్రతిమాలింది.

సరేనని లోపలికి వెళ్ళా ఆమెను తీసుకుని. చెప్పమ్మా ! అన్నాను. ఏడుపు మొదలు పెట్టింది. నాకు ఒక్క క్షణం చిరాకుగా అనిపించింది. "ఏంటమ్మా, విషయం చెప్పమని గట్టిగా అడిగా.

"నేను రజియా తల్లిని టీచర్..కానీ రజియా నాతో ఉండదు. నేను, నా భర్త విడిపోయాం" అంది.

నాకూ ఈ విషయం తెలుసమ్మా ! అన్నాను.

టీచర్, నాకు రజియా తండ్రికి 8 సంవత్సరాల క్రితం పెళ్ళి అయ్యింది. మాది పేద కుటుంబం అయినా ఒక్కదాన్నే ఆడపిల్లనని మా తల్లిదండ్రులు స్తోమత కన్నా ఎక్కువ కట్నం ఇచ్చి పెండ్లి చేశారు. పెళ్ళయిన సంవత్సరం నుండి మా అత్తగారు అదనపు కట్నం కావాలని విసిగిస్తూ ఉండేది. నా భర్త స్వతహాగా మంచి వాడే కానీ మా అత్తగారు నూరిపోయడంతో తను కూడా నాతో కట్నం విషయంగా కాస్త కటువుగా ఉండటం మొదలుపెట్టాడు. నాకు మా పుట్టింటి పరిస్థితి తెలుసు కాబట్టి వారు బాధించినా మా తల్లిదండ్రులకు చెప్పేదాన్ని కాదు. రోజులు గడిచే కొద్దీ వారి హింసలు ఎక్కువయ్యాయి. శారీరక హింస మొదలుపెట్టారు. ఈ లోపు నేను గర్భవతి నయ్యాను. అయినా కనీస కనికరం కూడా చూపేవారు కాదు. ఒక్కొక్కరోజు తిండానికి అన్నం కూడా పెట్టేవారు కాదు. నా అవతారం చూసి మా అమ్మ రోజూ ఏడ్చేది. బిడ్డ సక్రమంగా పుట్టి నేను మామూలు స్థితికి వస్తానో లేదో అని అమ్మ దిగులు పడేది. డాక్టరుకి చూపిస్తే రక్తం తక్కువగా ఉంది, బలమైన ఆహారం, మందులు వాడమంది. ఇలా కొన్ని రోజులు గడిచి కొంచెం కష్టపడి బిడ్డను కన్నాను. అదే ఈ రజియా.

ఐదవ నెల్లో నన్ను అత్తగారింటికి పంపడానికి మా అత్తగారికి కబురు చేస్తే అదనంగా కట్నం ఇచ్చి పంపమన్నారు. ఇప్పటికే నా వల్ల అప్పుల పాలు అయిన మా వాళ్ళు ఇంకా అప్పులు చెయ్యలేక పెద్ద మనుషులతో పంచాయితీ పెట్టారు. వారు పంచాయితీ చేసి కొంత డబ్బులు ఇవ్వాలని సమయం తీసుకుని డబ్బు సర్దుబాటు చెయ్యమన్నారు. ప్రస్తుతం నేను బిడ్డను తీసుకుని అత్తగారింటికి వెళ్ళేటట్లు ఒప్పొందం.
రోజులు గడుస్తున్నాయి. రజియా పెద్దదవుతుంది. డబ్బు సర్దలేదని అత్తగారి హింస మళ్ళీ మొదలయ్యింది. ఈ సారి నా భర్త కూడా నా మీద చెయి చేసుకోవడం మొదలు పెట్టాడు. వారి హింసను తట్టుకోలేక ఒక రోజు బిడ్డను తీసుకుని పుట్టింటికి వచ్చేశా. మా అత్తగారు మళ్ళీ పంచాయితీ పెట్టి బిడ్డను సాకే ఆర్థిక వెసులుబాటు లేదని తమ ఇంటి బిడ్డను తమకే ఇవాలని రజియాను వారే తీసుకున్నారు. నా బాధ ఎవరూ పట్టించుకోలా. అప్పటి నుండి నా బిడ్డకు దూరమయ్యాను.

బిడ్డను చూడాలని అమితమైన కోరికగా ఉంది. మీ స్కూలులో చేర్చారని తెలిసింది. ఒక్కసారి చూపించండి టీచర్ ! ప్లీజ్..కన్నీళ్ళు కాలువలు కట్టాయి.
ఆమె బాధ నా గుండెని పిండేసింది. కానీ ఒక బాధ్యతాయుతమైన టీచర్‌గా ఎవరైతే నా దగ్గర విద్యార్థులను చేర్చారో వారే పిల్లలపై అసలు హక్కుదారు.

ఇప్పుడు నేను రజియాను చూపించిన విషయం తండ్రికి తెలిస్తే నన్ను వారు ప్రశ్నించడానికి పూర్తిగా అర్హులు.

"ప్లీజ్ టీచర్..ప్లీజ్" అర్థిస్తుంది ఆమె.

ఆఫీస్ బాయ్ ని పిలిచి  రజియాని పిలవమన్నాను.

రజియా వచ్చింది. తల్లిని ఇంతకు ముందు చూసిన గుర్తులేదేమో..ఏ భావం లేకుండా నిల్చుంది.

ఆమెకు కన్నీరు ఆగట్లేదు. పాపను దగ్గరకు తీసుకుని హత్తుకుంది. ఎంత మనోహరమైన దృశ్యం. పది నిముషాలు పాపని ముద్దులతో ముంచెత్తింది. తన వెంట తెచ్చిన మిఠాయిలు తినిపించింది. ఇంక రజియాను వెళ్ళమని చెప్పాను. ఎవరో తెలియక పోయినా స్వీట్లు తీసుకుని సంతోషంగా వెళ్ళింది.

చాలా సంతోషంగా ఉంది టీచర్..మీ మేలు మర్చిపోలేను. మీ రుణం తీర్చుకోలేను అంది.

ఇవన్నీ వద్దమ్మా ! ఇంకొక సారి నీవు  రజియా కోసం స్కూలుకు వస్తే నాకు ఇబ్బంది వస్తుంది. దయచేసి ఈ విషయాన్ని స్కూలు బయట పరిష్కరించుకోండి. రజియాకి కూడా ఇలా కలవడం మంచిది కాదు. కోర్టులో పరిష్కరించుకోండి. హిందూ లా అయినా ముస్లిం లా అయినా తల్లి ప్రేమలో తేడా లేదు. బిడ్డ సంరక్షకురాలు ఎప్పుడూ తల్లే. దానికి అనుగుణంగా నువ్వు నీ కాళ్ళపై నిలబడి ఆర్థికంగా నీ బిడ్డని పోషించుకోగలనని నమ్మకం కలిగిస్తే ఖచితంగా విజయం నీదే. నువ్వు నీ బిడ్డను నీ సంరక్షణలోకి తీసుకోవడానికి ఎవరూ అభ్యంతర పెట్టరు... అన్నాను.

నమస్కరిస్తూ లేచి వెళ్ళింది.
సంవత్సరం గడిచింది.
రజియా 1వ తరగతి ముగింపు కొచ్చింది. కానీ తండ్రి, నాయనమ్మ దగ్గరి నుండే స్కూలుకు వస్తుంది. దీనిలో మార్పు ఎప్పుడు వస్తుందో చూడాలి మరి...

# దీపం కింద చీకటి



జ్యోతిర్మయి లెనిస్

సుద్దోధనుడి రాజధాని కపిలవస్తు అంతా కోలాహలంగా వుంది. ఎక్కడ చూసినా "గౌతమ భుద్ధుడు శిష్య సమేతంగా కపిలవస్తుకి వస్తున్నాడంట" అని ప్రతి వీధిలో ఒకరితో ఒకరు చెప్పుకుంటున్నారు. రాజోధ్యానవనంలో కూడా ఉత్సాహభరిత వాతావరణం నెలకొన్నది. ఎన్నో ఏళ్ళ క్రితం సత్యార్థియై కుటుంబాన్ని పరిత్యజించి ఒంటరిగా వెళ్ళిన గౌతముడు మళ్ళీ ఇన్ని ఏళ్లకు బుద్ధుడిగా శిష్య సమేతుడై రాజ్యంలో అడుగు పెడుతున్నాడు. నగరమంతా వివిధ రకాల పుష్పాలతో మనోహరంగా అలంకరించి ఘన స్వాగతానికి ఏర్పాట్లు చెయ్యబడ్డాయి. 'నిరాడంబరునికి ఇటువంటి స్వాగతం సమంజసం కాదు' అని యశోధర మొత్తుకున్నా తమ ఆనందాన్ని వ్యక్తపరచటానికి, అలవాటైన పద్ధతినే పురజనులూ, సుద్దోధన మహారాజూ ఎంచుకున్నారు. వారి ఉత్సాహాన్ని నీరుకార్చటం ఇష్టం లేక యశోధర మిన్నకుంది. గౌతముడు సర్వం పరిత్యజించిన పిదప అతని గురించి ఎప్పటికప్పుడు వార్తలు సేకరిస్తూ అతని బోధనలకు అనుగుణంగా తనని తాను మార్చుకుంది యశోధర. మహారాణిగా కాక ఒక సాధారణ వ్యక్తిగా జీవించటం మొదలు పెట్టింది. అలంకరణలకూ, ఆడంబరాలకూ దూరమై నార చీరలు కట్టుకుంటూ రోజుకి ఒక పూట భోజనానికి పరిమితమైంది.

కుమార్తెను అలా చూడలేక, అలా అని యశోధర అభిమతానికి వ్యతిరేకంగా ఆమెను బలవంత పెట్టలేక సుపాబుద్ధుడు, ఆయన భార్య పమిత మానసికంగా నలిగిపోయేవారు. సుద్దోధన మహారాజూ ఆయన భార్య మహామాయ కూడా కోడలిని రాచరిక జీవితాన్ని అనుభవించమని ఎంతో చెప్పిచూసారు. కొంత కాలానికి యశోధరను తన చిత్తం వచ్చినట్లే వుండనివ్వటం మంచిదని భావించి వారంతా తమ ప్రయత్నాలను మానుకున్నారు. ఉద్యానవనమంతా కోలాహలంగా వున్నా సిద్ధార్థుని పుత్రుడు రాహులుడు మాత్రం అన్యమనస్కుడి గానే వున్నాడు. తనకు ఊహ తెలిసిన తరువాత మొదటిసారి తన కన్న తండ్రిని చూడబోతున్న సమయాన, అతని మనస్సంతా అలజడిగా వుంది. రామాయణంలో రాముడు తన భార్య సీతను అడవికి పంపి బంధాన్ని తెంచుకున్నాడు. అయినా అందరూ ఆయనను ఆదర్శ పురుషుడిగానే చూస్తున్నారు. తన తండ్రి అందరినీ రాజ్యంలో వదిలి, తాను దూరంగా వెళ్లి బంధనాలు తెంచుకున్నాడు. జనులు ఈయనను కూడా ఆరాధ్యుడిగా కొనియాడుతున్నారు. రాముడు పిల్లలకు తండ్రి స్పర్శను దూరం చేసాడు. తన తండ్రి కనీసం తనను ఇంత వరకు తాకిన గుర్తు కూడా తనకు లేదు. ఈ వైరుధ్యాలు ఆ చిన్ని మనసుకు శాంతిని లేకుండా చేసేవి. "అమ్మా ! సత్యాన్వేషణకు నాన్నగారు వెళ్ళేటప్పుడు మనలను కూడా వెంట తీసుకు వెల్లవచ్చు కదా. ఆయన అలా వెళ్ళిపోవటం నీకు బాధ కలిగించలేదా " అని అమ్మను ఎన్నో సార్లు అడిగాడు. అన్ని సార్లూ యశోధర చిరునవ్వు నవ్వి , "నాయనా, మీ నాన్నగారు ప్రపంచ హితానికై మార్గాన్వేషితులై వున్నారు. వారి అన్వేషణలో మనం అవరోధాలుగా ఉండరాదు. చుట్టూ వెలుతురు పంచే దీపం కింద చీకటి వున్నట్లుగా, ఎంతో మందికి హితాన్ని చేకూర్చేటప్పుడు మనలా కొందరికి బాధ కలిగించక తప్పదు." అని చెప్పి తనను సమాధానపరిచేది. మనస్సు శాంతించకపోయినా అమ్మను బాధించరాదని తాను మిన్నకుండేవాడు. అప్పుడప్పుడు బుద్ధుడి ఆహింసా సిద్ధాంతాలనూ, ఆయన ఘనతనూ ఆనోటా, ఈనోటా విని అంతర్ముఖుడై ఉంటూ "నాన్నగారి అహింసా సిద్ధాంత అన్వేషణ ఒక పసివాడికి తండ్రిని లేకుండా చేసిన హింసాత్మక ఘటనతో ప్రారంభం కావటం విచిత్రం ' అని అనుకుంటూ ఉండేవాడు.

మరలా అంతలోనే, ప్రసవ వేదన లేకుండా కొత్త సృష్టి సాధ్యం కానట్లే కొత్త సిద్ధాంతాలు కూడా దగ్గరి వారికి వేదన కలిగించక తప్పదేమో అని తనకు తాను సమాధానపరుచుకునేవాడు. తండ్రిని గురించి ప్రస్తావన వచ్చినప్పుడు గర్వం కానీ, ఆప్యాయత గానీ తాను అనుభవించి ఎరగడు. తనకి తండ్రి పట్ల ఎటువంటి భావం వుందో తనకే అర్థం అయ్యేది కాదు. "తాను పుట్టిన రోజునే, కనీసం తనను చూడనైనా చూడక, అస్పష్ట లక్ష్య సాధనకు బయలుదేరినందుకు ఆయనపై కోపమా? లేక ఆయనకు ముప్పై ఏండ్లలో కలిగిన వైరాగ్యం తనకు జన్మతః కలిగి తత్కారణంగా ఆయన పట్ల ఎటువంటి ప్రత్యేక భావన కలగటం లేదా?" అని తనలో తాను ఎన్నో సార్లు తర్కించుకున్నా, సమాధానం దొరికేది కాదు. మనసు శాంతించేదీ కాదు. చెలికాండ్లు వారి తండ్రుల భుజాలపై కూర్చుని, వారు చెప్పే కథలు వింటూ వ్యాహ్యాళికి వెళుతుంటే తనకు ఆ అవకాశం లేక తనలో తానే దుఃఖితుడై మరింత ముడుచుకునేవాడు.

వృద్ధాప్యం, రోగం, మరణం ఇత్యాదులు తన తండ్రిని సత్యాన్వేషణకు పురికొల్పటం రాహులుడికి విచిత్రంగా అనిపించేది. అవన్నీ, ఏ జీవికైనా సహజం కదా. దానిని ఆమోదించి ముందుకు సాగక, కారణాల అన్వేషణతో వున్న ఆనందాన్ని పణంగా పెట్టి తన తండ్రి తెలుసుకున్నది ఏమిటి? పోనీ, ఆయన తెలుసుకున్నానని అనుకుంటున్న సత్యం ఆయనకు సంతోషాన్ని ఇచ్చినంత మాత్రాన అది అందరికీ ఆనందకారకం కాగలదని ఎలా నిర్ధారించటం? ఆయన చుట్టూ చేరుతున్న వందలాది శిష్యులు ఆ ఆనందాన్ని మరి ఎందులోనూ పొందలేక ఆయనను అనుసరిస్తున్నారా? అన్ని రోగాలకూ ఒకే ఔషధం పనికి రానప్పుడు, అందరికీ ఒకే సత్యం ఆనందాన్ని ఇస్తుందా? జిహ్వకో రుచి వున్నట్లు పుర్రెకో సత్యం ఎందుకు ఉండరాదు? నాన్నగారు తెలుసుకున్న సత్యం నాన్నగారిదే అవుతుంది కానీ, అందరిదీ అవ్వనవసరం లేదు కదా. అలాంటప్పుడు ఆయన తన చుట్టూ అనుచరులను ఎందుకు అనుమతిస్తున్నారు? తోట పని చేసేవారికి ఆ పనిలోనే ఆనందం కలగవచ్చు కదా? ఆ పని వదిలి నాన్నగారిని అనుసరించటం వివేకమేనా? ఆయన చుట్టూ వున్నది అనుచరులా, అనుకరణ చేసేవారా? రాహులుడి మనస్సులో ఇటువంటి ప్రశ్నల పరంపర కొనసాగుతూ వుంటే, బయట కోలాహలం మరింత పెరిగింది. ఎవరో "బుద్ధ భగవానుడు వచ్చేసారు" అని పెద్దగా సంతోషం పట్టలేక అరుస్తున్నారు. దూరం నుండి తన తండ్రి, వందలాది శిష్యులతో ప్రసన్న వదనుడై మెల్లగా వస్తున్నారు. "రాహులా, మీ తండ్రిగారిని కలుద్దాము పద" అని యశోధర చేయి పట్టుకుని రాహులుడిని తీసుకు వెళ్తున్నది. "నీ సందేహాలన్నిటికీ మీ నాన్నగారి వద్ద సమాధానాలు వుంటాయి పద" అని తనయుని మనస్సు చదివిన యశోధర చిరునవ్వుతో అనగా, చిరు దరహాసం చేసాడు రాహులుడు.

తండ్రిపై ఎటువంటి ప్రత్యేక బావన లేక రాహులుడూ,తనయుని పట్ల ఎటువంటి ప్రత్యేక బంధమూ లేక బుద్ధుడూ,ఒకరికి ఒకరు ఎదురయ్యారు.

PMP Easy.com

46838 Willowood Pl, Sterling, VA 20165
**Phone:** (571) 488-1520
**Email:** MyPMP@PMPEASY.com
http://www.pmpeasy.com

Children's Manor
MONTESSORI SCHOOL

4465 Montgomery Rd, Ellicott City, MD 21043
**Phone:** (410) 461-6070
**Email:** ellicottcity@childrensmanor.com
http://www.childrensmanor.com/ellicottcity/

ENTMatrix, Inc.

3448 Ellicott Centre Dr., Suite # 204,
Ellicott City, MD 21043
**Phone:** (410) 881-0455
**Email:** hr@entmatrix.com
http://www.entmatrix.com

**Soma Barman**, Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



THE BOB LUCIDO TEAM
*of* Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

MATHNASIUM
The Math Learning Center

3290 Pine Orchard Ln, Ellicott City, MD 21042
**Phone:** 443-863-MATH (6284)
**Email:** ellicottcity@mathnasium.com
http://www.mathnasium.com/ellicottcity

icore Infotech

- IT Consulting
- Application Development
- IT Training (Class Room & Online)
- Health Information Technology
- Search Engine Optimization

## ICORE INFOTECH INC

8726 Town and Country Blvd, Suite 101
Ellicott City, MD 21043
Phone: 301-221-6677 | hr@icoreinfotech.com

Primatech Solutions Inc
Success Comes with Connectivity

## Primatech Solutions Inc.

6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com

CVATax
Comilang & Varghese Associate

301-910-6876

## CVATax

Comilang & Varghese Associates
Tax Preparation
*Federal & State Returns*
www.cvatax.com

CURIE LEARNING
learning with the leader ...

www.curielearning.com

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298

yuva DANCE ACADEMY

- ✓ Bollywood Fusion
- ✓ Kathak Classical
- ✓ Bollywood Zumba
- ✓ Garba

## YUVA Dance Academy

3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

# స్వర్గం

-రవి కొప్పరపు

"Be careful about what you wish for.... you may get it"

"మీరు కోరుకునేది జాగ్రత్తగా కోరుకోండి. ... అది మీకు దక్కచ్చు"

----- (పురాతన సామెత)

★ ★ ★ ★ ★

నేనొక దొంగని. దోచుకుంటాను. నా దొంగతనం గురుంచి మీకు తెలిసినా మీరు ఏమీ చెయ్యలేరు. ఎందుకంటే నా అవసరం మీకుంది. నా అవసరం మీలాంటి చిన్న, మధ్యతరగతి వాళ్ళకేకాదు, డబ్బున్న వాళ్ళకి కూడా వుంది. నా ఉద్యోగం అలాంటిది. నేనొక ఇంటర్నేషనల్ బ్యాంక్ కి ఏరియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ని. నా కింద దాదాపు వంద మంది పని చేస్తారు. మీలాంటి మధ్య తరగతి పామరులకి అప్పు కావాలన్నా (అఫీషయలుగా), డబ్బు కావాలన్నా (అనఫీషయలుగా), లేదా 'పెద్దవాళ్ళకి' డబ్బు లావాదేవీలు చెయ్యాలన్నా నా దగ్గరికి రావలసిందే. ఆఫ్కోర్స్, వేరే బ్యాంకులు ఉన్నాయనుకోండి. మీలాంటి చిన్న, చితక కుటుంబీకులు అలాంటి చోటికి వెళ్ళచ్చు. దాని వల్ల నాకు పెద్ద నష్టం లేదు. కాని ' పెద్ద వాళ్ళు ' నా దగ్గరికే వస్తారు. నేనిచ్చే సర్వీసు అలాంటిది మరి.

దొంగ అక్కౌంట్లు సృష్టించి, వేరే మారు పేర్లు మీద పెట్టి, 'పెద్ద వాళ్ళకి ' బాగా హెల్ప్ చేస్తాను. దాని మీద వచ్చే కమీషను మీ సంవత్సర ఆదాయనికి నాలుగు రెట్లు ఉంటుంది. అలాగే, మీకు తెలియకుండా మీ పేరు మీద అక్కౌంట్లు ఓపెన్ చేసి, దాని మీదా కమీషను ఫీజు పెట్టి, మీ దగ్గర డబ్బు గుంజుతా. ఆ డబ్బు కొంత 'పెద్ద వాళ్ళకి ' ఇస్తా, దానికి తిరుగు సహాయంగా వాళ్ళు నన్ను పోలీసు కేసులు, వాటి నుంచి కాపాడతారు. మీరు గొంతెత్తి ఏమిటిది అని ప్రశ్నిస్తే, మీ ఇల్లు వాకిలి ఊడ్చి, మిమ్మల్ని జైలుకు కూడా పంపగలను. ఇంకా గొడవ చేస్తే.....ఈ మధ్య రోడ్డు మీద తాగి కార్లు, ట్రక్కులు నడుపుతుంటారంట. మరి మీరు బయటకి వెళ్ళేటప్పుడు జాగ్రత్త సుమా. కొంతమంది మా మధ్య తరగతి కస్టమర్లు ఇలానే పాపం పోయారు. ఏమిటో, ఇలా గొడవ చేసిన వాళ్ళకు మాత్రామే కాకతాళీయంగా జరిగింది.

డబ్బు పవరు అలాంటిది మరి. నాకు డబ్బు కావాలి, మీ దగ్గర అది వుంటే మిమ్మల్ని ఇంకా సంపన్నవంతుల్ని చెయ్యగలను. లేదంటే మీరు నాకు అనవసరం. అసలు నేను పదిహేడేళ్ళ క్రితం పెళ్ళి చేసుకుంది కూడా అందుకే. కట్నం కోసం. పెళ్ళి అంటే గుర్తొచ్చింది, నాకు అమ్మాయిల వ్యామోహం కూడా వుందండోయ్. మనలో మాటకాని, ఎవరికి వుండదు? డబ్బు కోసం పెళ్ళైతే చేసుకున్నా కాని, మా ఆవిడతో పెద్ద పడదు. తను ఓమాదిరిగా వుంటుంది. అందుకే, కలిసే వున్నా, ఎవరి 'జీవితాలు ' వాళ్ళవి. మరి నా వ్యామోహం తీరేదెలా? చింతించకండి సార్, మా కస్టమర్లు ఉన్నారు కద. అందులో కొందరు బాగా కష్టాల్లో వున్నవాళ్ళు, యుక్త వయస్సు వాళ్ళు ఉంటారు. కాబట్టి....

నాకెన్నో కోరికలున్నాయి. అనంతమైన డబ్బు కావాలి, ఆర్భాటమైన జీవితం, విలాసవంతమైన భవనం కావాలి. చుట్టూ అద్భుతమైన అందాలరాసులు ఎప్పుడూ ఉండాలి. నేనేమి చెప్తే అది చేసే పని వాళ్ళు ఉండాలి. డబ్బు లేని వాళ్ళని అసహ్యించుకోవాలి, వాళ్ళని కించపరచాలి..ఆ వికృతానందం పొందాలి. నన్ను ఒక ఘనమైన వ్యక్తిగా చూసి, 'పెద్ద వాళ్ళు ' నన్ను కలవడం కోసం ఎదురు చూడాలి. ఓహో...ఇంకా చాలా వున్నాయిలెండి.

ఏమిటి, నన్ను అసహ్యించుకుంటున్నారా? అంత కన్నా మీరేమి చెయ్యలేరు....మీ దగ్గర డబ్బు లేకపోతే. 'పెద్ద వాళ్ళు ' అసహ్యించుకున్నా, వాళ్ళ పని జాగ్రత్త గా చేస్తే, వాళ్ళు పట్టించుకోరు, పైగా వాళ్ళు కూడా నా బాపతే. కాకపోతే వాళ్ళ దగ్గర విపరీతమైన డబ్బుంది. నాకూ వాళ్ళ లెవెల్ కి వెళ్ళాలని ఆశ. ఆ ఆశే నన్ను ఈ అర్ధరాత్రి వేళ, పెద్ద గోడౌను లో ఒక కుర్చీకి కట్టేసి, మొహం మీద దెబ్బలతో, ఒంటి మీద వేడి వాతలతో, తల నుంచి ధారగా రక్తం కారుతూ, చావును దగ్గర చేసింది.

ముందే చెప్పాగా, 'పెద్ద వాళ్ళ ' పని జాగ్రత్తగా చెయ్యాలని. వాళ్ళ అక్కౌంట్లు ఏళ్ళ తరబడి 'సర్దుతున్నా '. మరి కళ్ళ ముందు అంత డబ్బు కనపడుతూ, మనది కాకపోతే ఉస్సూరుమనదు? అందులో కొంచెం,... పిసరంత, తీసుకొని ఒక ఫేక్ అక్కౌంట్లో వేసుకొని పోతే, రాను రాను అది పెద్దదవుతుంది. ఆ పిసరంత పెద్దది కాదు. తీసినట్టు ఎవరికీ తెలియకపోవచ్చు. కాని ఆ పిసరంత ని మళ్ళీ మళ్ళీ తీసుకుంటే? అది 'పెద్దదయ్యాక ' వేరొక ఫేక్ అక్కౌంటుకి మార్చి, మళ్ళీ అది పెద్దదయ్యాక మళ్ళీ ఇంకో అక్కౌంటు సృష్టించి....సర్లేండి, ఇంతకి చెప్పొచ్చేదేమిటంటే, పెద్దవాళ్ళ దగ్గర నుంచి కొంచెం, కొంచెం డబ్బు కాజేశా. కొంచమే కదా, వాళ్ళకు తెలియదు, పైగా నేనే కదా లావాదేవిలన్నీ చూసేది.

వాళ్ళు పెద్ద వాళ్ళు ఊరికనే అవ్వరు కదా. వాళ్ళకు తెలిసిపోయింది. ముందు ఇది వాళ్ళ కోసమే చేస్తున్నానని బుకాయించాను. అసలు విషయం అది కాదు. నేను కాజేసిన డబ్బు చాలా మొత్తమే కాని, వాళ్ళకి పెద్ద ప్రాబ్లెం కాదు. ప్రాబ్లెం ఏమిటంటే నా 'వ్యామోహం '. మొత్తం స్టోరీ ఎందుకులెండి, నేను ఎవరినైతే తాకకూడదో, వాళ్ళని తాకాను. అది కూడా తాగి వున్న మైకం లో. పైగా వాళ్ళెవరి తాలూకనో చెప్తే, నేను ఇంకా రెచ్చిపోయి, నా 'పని ' చెయ్యకపోతే వాళ్ళ బండారం బయటపెడతానని బెదిరించా.

మెల్లగా స్పృహ వచ్చేసరికి, ఇదిగో ఈ గోడవునులో, కుర్చీ కి కట్టేసి వున్నా. ఎదురుగా నలుగురు ధృడమైన ఆజానుబాహులు. వాళ్ళ చేతుల్లో రకరకాల వస్తువులు ఉన్నాయి. అవి నా శరీరం మీద అల్రెడీ 'శ్రమ ' పడినట్టు గుర్తులు. ఒక 'పెద్దాయన ' ముందుకి వచ్చి, అక్కౌంట్ల గురుంచి అడిగి, నేనేమీ చెప్పక పోయేసరికి, ఎదురుగా వున్న ఒక ఆజానుబాహుడి భుజం మీద చెయ్యేసి, నా వంక ఒక క్షణం చూసి వెళ్ళిపోయాడు. అతను పక్కనే మండుతున్న వెల్డింగ్ రాడ్డు అందుకున్నాడు. ఓహ్...నా చావు తొందరగా రాదన్నమాట. సరే, నేను రప్పిస్తా. ఏమో, నేను బయటపడచ్చు కూడా. అంత బాధలోను నేను కుర్చీ తో సహా గభాలున లేచి, ఆ ఆజానుబాహుడి వైపు దూసుకెళ్ళి, గుద్దాను. అతనికేమి అవ్వలేదు కాని, కొంచెం తడపడ్డాడు. ఇంతలో మిగతా వాళ్ళు వచ్చి మళ్ళీ నన్ను కూర్చోబెట్టి, పట్టుకున్నారు. నా కాలుకి కట్టిన తాడు కొంచెం వదులైంది. మెల్లగా వదిలించుకొని, కాలితో ఒకడి 'కింద ' కొట్టి, లేచి పరిగెత్తా...కుర్చీ తో సహా. మూడడుగులు వేసేసరికి నా తల లో ఒక బుల్లెట్టు దిగింది....కళ్ళారిపోయేముందు చూశా..ఎదురుగా గన్ తో ఆ పెద్దాయన...సక్సెస్! చావు తొందరగా వచ్చింది.

★ ★ ★ ★ ★

"మిస్టర్ వామన్, లేవండి...హలో...లేవండి సార్". ఎవరో పిలుస్తున్నారు నన్ను. కళ్ళు తెరవడానికి ప్రయత్నం. కుదరట్లేదు. "ప్రయత్నించండి సార్, మెల్లగా తెరవండి". కష్టం మీద కొద్దిగా తెరుస్తున్నా. మసగ్గా వుంది. ఎక్కడున్నా? గుర్తొచ్చింది... గోడవున్లో...ఆ నలుగురు ఆజానుబాహులు, 'పెద్దాయన ', కట్టేసిన కుర్చీ.....తలకి బులెట్టు....

ఠక్కున మెలుకువ వచ్చింది, కానీ కళ్ళు ఇంకా తెరుచుకోలా..."లేవండి సార్, అదీ, మెల్లగా కళ్ళు తెరవండి". ఎవరిదా గొంతు? పెద్దాయనదా? నన్ను కాల్చి కళ్ళు తెరవమంటాడేమిటి? పోలీసులా? అసలు నాతో నేను మాట్లాడటమేమిటి? నా తలలో బుల్లెట్ ఏమైంది? కళ్ళు పూర్తిగా తెరిచా. నా మొహంలోకే చూస్తూ, మోకాలి మీద కూర్చున్నాడొకతను. పొడవాటి నల్ల కోటు, జుట్టు నూనె రాసి వెనక్కి దువ్వినట్టు వుంది. నా మొహాన్ని కదుపుతూ, "లేవండి సార్, మీరు వచ్చి కొంత టైమైయ్యింది."

లేచి కూర్చున్నా. చుట్టూ చూస్తే తెల్లటి పాల రాళ్ళ లాగ వున్న అత్యంత విశాలమైన గోడలు నలువైపులా....పైన చూస్తే అసలు సీలింగు వుందో లేదో తెలియట్ల..అంతా తెల్ల మయం. కాని కంటికి కాంతివంతంగా ఏమీ లేదు. పిచ్చివాడిలా చుట్టూ చూస్తుంటే, నా పక్కనున్నతను " ఆ..మిస్టర్ వామన్, మీరు కొంచెం సర్దుకుంటే మీతో మాట్లాడాలి"...

"ఆ..ఏంటి?" ఇది నా ఊహ? నిజమా?
"మీతో కొంచెం మాట్లాడాలి సార్"
"మీ...మీరు...నే..నేనెక్కడ.." ఎక్కడ మొదలెట్టాలి, ఏమడగాలి?
"అదే.. వస్తున్నా. నా పేరు కాల్. అదే, ఫోన్లో వచ్చే కాల్ లాగన్నమాట. మీరొస్తున్నారని తెలిసి మీ కోసం వెయిట్ చేస్తున్నా. మీకవసరమైన సదుపాయాలన్నీ రెడీ చెయ్యాలి. మీకేం కావాలో చెప్తే, అవి తయ్యారు చేస్తా"
ఏమిటీ పిచ్చి వాగుడు? ఈ కాల్ గాడెవడు?
"నేనెక్కడ వున్నాను? మీరెవరు? పోలీసులా? " తల తడుముకుంటున్నా, బుల్లెట్ దెబ్బ కోసం.
ఆ కాల్ గాడు నిట్టూర్చాడు..

" సార్, మీ తల లోకి బుల్లెట్ దిగింది. మీరు చనిపోయి చాలా సేపయ్యింది. ఇక్కడ మీరున్నది భూమి మీద కాదు...ఆ..చెప్పాలంటే ఆకాశంలో కూడా కాదు...అసలు ఎక్కడా కాదు ఈ ప్రదేశం. కొంత మంది చనిపోయిన తరువాత ఇక్కడకి వస్తారు, మీలాగ. మీకు కావలసినవి చూడటం నా భాధ్యత. మీరు కాస్త కుదురుకుని, మీకేం కావాలో చెప్తే నేను మొదలెడతాను. ఇంకా చాలా మందికి కూడా చెయ్యాలి"
సో...నేను చచ్చానన్న మాట. ఫినిష్. నా జీవితం అయిపోయింది. ఇది నిజమా? కలేమో, యమగోల సినిమా లాగ. కాని అందులో ఎంటియారు యమలోకం లోకి కదా వెళ్ళింది. ఇది చూస్తే స్వర్గం పోలికలు కనపడుతున్నాయి. పైగా వీడెవడో ఏం కావాలి అని వెంటపడుతున్నాడు. మన పురాణాల్లో స్వర్గం లాగ లేదు. అయినా నేను స్వర్గం లోకి వెళ్ళడమేమిటి? తల పట్టుకొని అడిగా,
"అంటే...ఇది స్వర్గమా? నేనేం అడిగినా ఇస్తారా?"
కాల్ చిన్నగా నవ్వు..
"మీరడగి చూడండి".
"ముందు ఒక బెడ్డు తయారు చెయ్యి, దిమ్మగా వుంది. పడుకొని లేచిన తరువాత చెప్తా"
"ఒక్క బెడ్డేంటి సార్, దానికి తోడు, రూము, భవనం అన్నీ ఏర్పాటు చేస్తాను...మీరు ఒప్పుకుంటే"
అసలే చచ్చి నేను షాకులో వుంటే వీడేంటి నాతో ఈ పరాచికాలు? సరే కానిద్దాం.
తలాడించాను, అవునన్నట్టు.
కాల్గాడు చప్పట్లు కొట్టాడు, ఒక పెద్ద లిమోసీన్ కారు వచ్చింది. వాడు తలుపు తెరిచి, వంగి వినయంగా నాకు లోపలికి దారి చూపించాడు. ఇదేదో అనుమానంగా అనిపించింది నాకు. నేను చావలేదేమో....ఆ 'పెద్దవాళ్ళు ' దండోపాయం పనిచెయ్యలేదని, సామ లేదా దానోపాయం ప్రయత్నిస్తున్నారేమో. నేను మెల్లగా లేచి, కారులోకి తొంగి చూసి, ఏమి లేదని కంఫర్మ్ చేసుకొని కూర్చున్నా. లిమోసీన్ కాబట్టి, లోపల మామూలు కారు కంటే విశాలంగా ఉంది. సీట్లు రౌండుగా పేర్చి ఉన్నాయి. నాకెదురుగా కూర్చున్నాడు కాల్ గాడు.
"ఎక్కడికి వెళ్తున్నాం?" అడిగా.
"మీ భవనానికి, అక్కడ మీరు కోరుకున్నట్టు విశ్రాంతి తీసుకొని, తరువాత ఏం చెయ్యాలో చెప్పండి నాకు"
"ఈ కారెవరిది?" అనుమానంగా అడిగా.
"మీదే సార్. అసలు మీకర్థం కావటంలేదనుకుంటా. మీరు ఇక్కడ ఏం కావలంటే అది చేసేలా చూడటమే నా పని. ఈ కారు మీకు నచ్చలేదా? మార్చేద్దాం"
"కారు బ్రహ్మాండంగా వుంది కాని, నేను కొనకుండా నాదేంటి? అసలు డబ్బులెక్కడివి? నా దగ్గర నుంచి చివర్లో అడుగుతారా?" ఇంకా నమ్మట్లేదు.
"లేదండి. ఇది మీదే. ఇక్కడ అంతా ఫ్రీ మీకు. మీ భవనం, కారు, భోజనం, బట్టలు అన్నీ మీ ఇష్టం."
మెల్లగా అడిగా "మరి, వస్తువులు సరే. మరి నాకు డబ్బులు కావాలంటే?"
"ఎంత కావాలి మీకు?"

పిచ్చోడు...సరే అడుగుదాం "కోటి రూపాయలు"

మౌనం దాల్చాడు. నోటికొచ్చినట్టు మాట్లాడాడు, కోటి అడిగేసరికి నోరుమూసుకున్నాడు.

ఇంతలో కారు ఆగింది. కాల్ గాడు, తలుపు తీసి బయట నుంచున్నాడు. నేను కారులోంచి బయటకి వచ్చి చూస్తే, అద్భుతమైన భవనం. ముందర అత్యంత మనోహరమైన గార్డెన్. దాని మధ్యలో నీళ్ళ ఫౌంటైన్. కారు ఒక పోర్టికో ముందు ఆగింది.

తలుపు తీసి లోపలికి వెళ్ళాం. అదేదో సినిమాల్లో వేసిన సెట్ లా ఉంది..పేద్ద హాలు, సోఫాలు, రౌండు మెట్లు, ఎవరో ఇద్దరు, ముగ్గురు నౌకర్లు, ఇంకా ఏవేవో..

"సార్, మీరు ఒకసారి ఆ డ్రెస్సర్ తీసి చూడండి" కాల్ గాడు అన్నాడు.

అది తీసి చూస్తే, నోట్ల కట్టలు! కుప్పలు తెప్పలుగా. పట్టుకొని నిజమో కాదో చూశాను..బ్యాంకు అలవాటు కదా. నిజంవే!

"ఏంటిది? ఎవరిది?"

"మీదే సార్. కోటి రూపాయలు కావాలన్నారుగా. ఇదిగో"

చెయ్యి వణికింది. ఇది నిజంగా స్వర్గమా?

"ఇవి నావా? ఇంకా కావలంటే?"

"అడగండి సార్, ఏం కావాలన్నా అడగండి"

ఏం కావాలన్నా?...ఏదైనా?.. ఓకే...

"సరే, నేను కొంచెం రెస్ట్ తీసుకొని వస్తా. మరి తరువాత నా 'కంఫర్ట్' సంగతేంటి?"

"తప్పకుండా మీరు చూస్తారుగా. మళ్ళీ  కలుస్తా "

★ ★ ★ ★ ★

నేను లేచి తయారయ్యేసరికి కాల్ గాడు హాలు సోఫాలో కూర్చొని ఉన్నాడు. నన్ను చూడగానే లేచి,

"మీ కోసం కారు రెడీ సార్, మీ కావలిసిన 'కంఫర్ట్ ' కూడా రెడీ. ఏం చేద్దామంటారు?"

వెనక ఎవరో చిన్నగా నవ్వినట్టనిపిస్తే, గిరుక్కున తిరిగి చూశా.

మన పురాణాల్లో అప్సరసలు, మన మిస్ వరల్డ్, యూనివర్సులు నా ఎదురుగా ఉన్న సుందరాంగుల ముందు దిగదుడుపే. అసలు ప్రకృతిలో అంత అందం సాధ్యమేనా? నేను దేశ, విదేశాలు తిరిగాను కాని, అసలు ఇలాంటి అద్భుతమైన భామలు ఊహకు కూడా తట్టలేదు, చూడలేదు.

నేను కాల్ గాడి దగ్గరికి వచ్చి అడిగా.

"చూడు కాల్. ఇవన్ని ఎందుకు చేస్తున్నావ్? ఈ కార్లు, బంగళాలు, డబ్బులు, బ్యూటిఫుల్ లేడీస్...నాకేంటి? అసలు నేను స్వర్గం లోకి రావడమేమిటి? నా గురుంచి నీకు తెలియదా? లేదా చివర్లో ఏదైనా లొసుగుందా?"

"ఇక్కడ చివర ఏమీ లేదు సార్. ఇదే చివర. మీ గురుంచి అంతా తెలుసు. మీ బ్యాంకు ఉద్యోగం గురుంచి, మీ అక్కౌంట్ల గురుంచి, మీరెవరికి ఏం చేసారో, మీ చిన్నప్పటి బయోడేటా నుంచి మీరు పోయేదాక అన్నీ ఫైల్స్ లో ఉన్నాయి. ఇవన్ని మీరు బతికున్నప్పుడు కావాలనుకున్నవే కదా.  ఇక్కడ మీరు కోరుకున్నది, మీకు కావలిసినప్పుడు అడగండి.  తెచ్చే భాద్యత నాది"

"అదే అడుగుతున్నా, ఎందుకని? నేనేమీ మహాత్ముడిని కాదు కదా, మామూలు మనిషిని కూడా కాను. మరి నాకేంటి ఈ స్వర్గ సుఖాలు?"

"అనుమానం వద్దు సార్. ఇవన్నీ మీకోసమే, అన్నీ ఫ్రీ. ఇక్కడ మీరే కింగు. ఎలాంటి లొసుగులు లేవు. మీ ఇష్టమొచ్చినట్టు ఉండచ్చు, ఏదైనా చెయ్యచ్చు. పోలీస్ కేసులు, అలాంటివి ఏమీ ఉండవు. అసలు పోలీసులే లేరు."
"మరి...ఇక్కడ చట్టాలు, రూల్సు?"
"మీరు ఏది చెప్తే అదే చట్టం, అదే రూలు. మిమ్మల్ని అడిగేవాడెక్కడా వుండడు, మీకు ఎదురు లేదు. ఇది మీ స్వంత రాజ్యం అనుకోండి."
ఆలోచిస్తూ అడిగా " మరి ఇక్కడ ఇంకెవరూ లేరా? నేనొక్కడినేనా? స్వర్గం మొత్తం నేనొక్కడినే అంటే నమ్మలేకపోతున్నా"
"మీరొక్కరే కాదు సార్. ఇంకా చాలా మందున్నారు. బాగా పేరుమోసిన వాళ్ళు కూడా వున్నారు. ఇది మీరుండే ప్రదేశం. వాళ్ళు వేరే చోటున్నారు."
ఏంటో, అంతా గందరగోళంగా ఉంది. నాలాంటోడు ఇక్కడేంటి?....
"మళ్ళీ చివర్లో డబ్బులు కట్టండనో, ఏదైనా పని చేసిపెట్టండనో, కాంట్రాక్టు ఏమైనా వుందా?"
"చెప్పా కద సార్, ఇదే చివర. ఇంక ఏమీ లేదు. నేను అడగను, ఎలాంటి కాంట్రాక్టు లేదు"
కొద్దిగా తేరుకున్నా..సుందరాంగుల వైపు చూస్తూ అన్నా,
"కార్లో ఊరంతా తిరగాలి, క్లబ్బులకి వెళ్ళాలి, కాస్త 'ప్రైవసీ' కావాలి...ఆ, ఓ పదికోట్లు కావాలి"
"యస్ సార్, కార్లోకి వెళ్దాం పదండి"
ఆ సుందరాంగులు నలుగురూ నాదగ్గరికి వచ్చారు. నేను వాళ్ళ నడుం చుట్టూ చెయ్యి వేసి, నవ్వుతూ బయల్దేరాను.

★ ★ ★ ★ ★

ఆ రోజునుంచి, పగలు రాత్రి తేడా తెలీయలేదు. ఎక్కడెక్కడో తిరిగాను, ఏదైనా చేశాను. ఒకసారి ఎవరినో తుక్కు తుక్కుగా కొట్టాలనిపించిందని చెప్పా కాల్ గాడితో, వాడు వెంఠనే ఎవర్నో పిలిచాడు. ఆ వచ్చినతను బ్యాంకు లోను కోసం వచ్చాడని, చెప్పాడు. అతన్ని చూస్తే అసహ్యం, కోపం కలిగింది. డబ్బులు అడుక్కునే వాడు నాదగ్గరేంటి. ఇష్టమొచ్చినట్టు తన్నా. నేను అలిసిపోయినతరువాత అతెనెళ్ళిపోయాడు. 'పెద్ద వాళ్ళని ' కలవాలని చెప్పా. కాల్ గాడు ఎవరో కొంత మంది పెద్ద మనుషుల్ని తీసుకొచ్చాడు. అందులో సినిమా ప్రొడ్యూసర్లు, బిజినెస్ వాళ్ళు, రాజకీయనాయకులు వున్నారు. అందరూ నాకు తెలిసిన వాళ్ళే. వాళ్ళు చావలేదు. కాల్ గాడే ఏదో మాయ చేసి వాళ్ళున్నట్టుగా తయారు చేశాడు. ఇష్టమొచ్చిన్నట్టు బూతులు తిట్టా వాళ్ళని, మొహం మీద డబ్బులు విసిరేశా. నా చుట్టూవున్న సుందరాంగులను వాళ్ళకు చూపించి, మళ్ళీ తిట్టా. కాల్ గాడిని అడిగి ఒక మెషీన్ గన్ తీసుకొని అందరినీ ఎడా పెడా కాల్చేశా....వాళ్ళని మళ్ళీ బతికించమని చెప్పి, టార్చర్ చేసి మళ్ళీ చంపా.. ఎవ్వరూ తిరిగి ఏమీ అనలేదు.
కాల్ గాడిని అడిగా, ఏంటి వాళ్ళకు ఏమీ అవ్వట్లేదా అని?
అవ్వాలనుకుంటే, వాళ్ళ ఆర్తనాదాల్ని వినాలనుకుంటే వినొచ్చు అన్నాడు...వెరీ గుడ్. ఆ పని కూడా అయ్యింది...

ఇలా కొంత కాలం గడిచింది. నా వికృతానందానికి నా ఊహే లోటు. నేనేమడిగినా కాల్ గాడు చేశాడు. ఒకసారి వాడిని కూడా కొట్టా, అయినా ఏమీ అనలేదు వాడు. కావల్సింది చేశాడు, తెచ్చాడు.
ఇంకా కొంతం కాలం గడిచింది. బోరు కొట్టేస్తోంది. ఎంత మందిని చంపుతా, ఎంత మంది భామలతో పడుకుంటా?

అన్నీ నేను కోరుకున్నట్టే జరుగుతున్నాయి. అన్నీ ముందే ప్లాన్ చేసినట్టు. ప్లాన్ చేసిందే కదా...నా ప్లాన్ నే, కాల్ గాడు పాటిస్తున్నాడు.. నా ఊహా శక్తి ఇంత తక్కువని ఇప్పటివరకు తెలియలేదు. నేను బతికున్నప్పుడైతే, 'పెద్ద వాళ్ళ ' డబ్బులు కొట్టేసినప్పుడో, మీ లాంటి చిన్న వాళ్ళని హింసించాలనుకున్నప్పుడో ఎగ్జైటింగ్ గా ఉండేది. ఎమయ్యేదో తెలిసేది కాదు, దొరక్కుండా తప్పించుకునే దారులు అలోచించాల్సి వచ్చేది. ఇక్కడా నాకు ముందే ఏం జరుగుతోందో తెలుసు. పోని అలా తెలీయకుండా చేద్దామంటే, ఇది నారాజ్యం. చివరికి నేనే "ఇంక చాలు" అంటే నేనే విన్నర్ ని....

ఇంక ఉండబట్టలేక కాల్ గాడిని అడిగా,
"ఇక్కడ వేరే వాళ్ళున్నారన్నావ్ కదా. వాళ్ళని కలుద్దాం"
"కుదరదు సార్"
అలాంటి మాట వాడి దగ్గర నుంచి వినడం ఇదే మొదటి సారి.
"ఏం?" అడిగా కోపంగా. ఈ కులాసా జీవితం నాకు బాగా పొగరు తెప్పించింది. అయితే ఏంటి?
"ఎవరి ప్రాంతంలో వాళ్ళుంటారు సార్. కలవడం ఉండదు. ఒకళ్ళ ఇష్టాల్లోకి ఇంకొకళ్ళు వెళ్ళలేరు సార్. అలా వెళితే, తమ స్వంత ఇష్టానుసారం చేస్తారు వాళ్ళ రాజ్యంలో ఉన్నట్టు. అది మీకు నచ్చదు."
"వెరీ గుడ్. నాకు నచ్చదు. కరెక్ట్. అప్పుడు గొడవలవుతాయి, కొట్టుకుంటాము. అది కొత్తగా ఉంటుంది. అదే కద నాక్కావల్సింది. ఏదైనా కొత్తగా చెయ్యాలి, ఎగ్జైటింగా వుండాలి. నా రాజ్యంలో పిచ్చి పట్టేస్తుంది నాకు ఇంకా ఎక్కువ కాలం వుంటే. అన్నీ చేసేశాను, చూసేశాను. ఇంకా ఏం చెయ్యాలి? తల బద్దలు కొట్టుకున్నా ఏమీ తట్టట్లా."
"పోనీ ఆ పని కూడా చెయ్యాలంటే చెప్పండి సార్, అరేంజ్ చేస్తా"
"ఏంటి?"
"తల బద్దలు కొట్టుకోవడం"
షాకయ్యా..
"మరి నేను చచ్చిపోతే? ఇవన్నీ పోతాయా?"
కాల్ గాడు నవ్వాడు "మీరు ఆల్రెడీ పోయారు సార్. మీ తల బద్దలుకొట్టుకుంటే, మళ్ళీ బతికిస్తాను. మళ్ళీ మీ రాజ్యంలో మీరుంటారు, ఎప్పట్లాగే మీ ఇష్టమొచ్చినట్టు చేసుకోవచ్చు. మీరు ఏ రకంగా చావాలనుకుంటే ఆ రకంగా చావచ్చు".
"అబ్బా, మళ్ళీ బతికి మళ్ళీ నా రాజ్యంలోనా? వేరే రాజ్యంలోకి వెళ్ళలేమా? నాకు బాగా పిచ్చెక్కిపోతుందయ్యా బాబు. చివరికి చావుకి కూడా రెడీ అయ్యాను"
"లేదు సార్. మీరు ఇక్కడే వుంటారు"
ఏమన్నాడు?
"ఇక్కడే వుంటానా? ఎక్కడికీ వెళ్ళనా? నరకానికి కూడా? పోని నరకాన్నే ఇక్కడికి తెప్పిచ్చు, ఏదో డిఫరెంటు గా వుంటుంది."
గట్టిగా నిట్టూర్చి అన్నాడు కాల్ గాడు.
"మీరుప్పుడున్నది అక్కడే సార్. అదే మీ రాజ్యం"

# Our Proud Sponsors

Greater
Montessori School

8866 Columbia 100 Pkwy, Columbia, MD 21045
**Phone:** (443) 741-2337
**Email:** info@greatermontessori.com
http://greatermontessori.com/

K C Accounting & Tax Services
Madhavilatha Chintalapati, CPA
9372 Paragon Way, Owings Mills MD 21117
Ph. (410) 988-7408 | Fax. (410) 558-6393
KC
ACCOUNTING & TAX SERVICES
ITIN - Certified Acceptance Agent
Authorized IRS e-file Provider

RELIS LLC
INFORMATION MANAGEMENT

- IT Staffing
- Software Development
- Application Maintenance
- QA Testing
- Software Re-Engineering
- IT Training

RELIS LLC Information Management
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

# Our Proud Sponsors

VTECH

- ✓ Application Performance Improvement
- ✓ Risk Management
- ✓ Robustness of Application
- ✓ Scalability and Flexibility
- ✓ Budgetary Benefits
- ✓ Staff Augmentation

3525 H Ellicott Mills Dr,
Suite # 106, Ellicott City
MD 21043
Phone: 415-797-7219
Email: harsha@vtech-llc.com
http://www.vtech-llc.com

KIDDIE ACADEMY®
EDUCATIONAL CHILD CARE

Mamatha Dasari
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

# సంతోషం

-చంద్రవదన

కొంత మంది ఎప్పుడు చూసినా చాలా సంతోషంగా కనిపిస్తుంటారు.ఈవిధంగా కనిపించడానికి, ప్రతి ఒక్కరికి తమ దైనందిన జీవితాలలో తారసపడే ఇబ్బందులను, వీరు ఒక ప్రాతిపదిక ప్రకారం తెలివిగా తప్పించుకోగలుగుతున్నారని అనుకొంటే -అది పొరపాటే.

ఇంకొంత మందిని చుస్తుంటాము - ఎప్పుడూ నీరసంగా కనిపిస్తుంటారు. వీరి జీవితం అంతా కష్టాలు తప్ప, సుఖాన్ని నోచుకునే అదృష్టం లేదు అని అనుకున్నామా - అదీ పొరపాటే.

మరి సంతోషం అంటే ఏమిటి? ప్రతి మనిషీ తన స్తితిగతులతో సంబంధం లేకుండా దీన్ని అనుభవించాలంటే ఎంచేయాలి?

ఇలా పొందవచ్చునేమో...

**జీవిత ప్రయోజనం కలిగి ఉండుట:**

జీవిత ప్రయోజనం అనగానే జీవిత లక్ష్యం అనుకుని చిన్ననాటినుండి మనకెదురయ్యే ప్రశ్నకి సమాధానం అని అనుకోకండి. ఇంజినీర్ అవ్వాలో, డాక్టర్ అవ్వాలో అనే లక్ష్యం గురించి కాదు. సైంటిస్టులను, సంఘ సంస్కర్తలను పక్కన బెడితే, మనం చేసే ఉద్యోగమ్మీద మన జీవిత ప్రయొజనం ఆదారపడుండదు. ఇక్కడ చెప్పదలిచినది ఏమిటంటే ఉద్యోగం ఉన్న వాళ్ళకి, లేని వాళ్ళకి కూడా జీవిత ప్రయోజనం అనేది ఉంటుంది. డబ్బో, ఉద్యోగమో లేకపోవడం వల్ల కలిగే బాధ అనిత్యము; ఆవిధంగానే డబ్బు, ఉద్యోగము ఉండడం వలన కలిగే సంతోషం కూడా అనిత్యమే. జీవిత ప్రయొజనం అని దేనినైతే అనుకుంటున్నామో అది వీటిని మించినది - అదే సంతోషాన్ని కలిగిస్తుంది. ఇక్కడ నెనేదో పెద్ద ఉపన్యాసం ఇస్తున్నానని అనుకోకండి.

మన జీవిత ప్రయోజనం మనలోనే దాగి ఉంటుంది. దానిని కనుగొనడమే ప్రథమ లక్ష్యం. ప్రతి ఒక్కరికి ఏదోకదాని మీద ఆసక్తి ఉంటుంది. ప్రతినిమిషం ఆ ఫలానా పని నేను చేయగలను, అది ప్రక్కవాళ్ళకన్నా నేనైతె ఇంకా బాగా చెసేదానిని అని అనుకుంటాము. ఆ పనివల్ల మీరు డబ్బు సంపాదించలేకపోవచ్చు. చుట్టూ ఉన్నవాళ్ళు, 'క్షణం తీరిక ఉండదు, దమ్మిడి ఆదాయం ఉండదు ' అని చతురోక్తులు కూడా విసరవచ్చు. కాని అ పని చేసినందువలన మీకు కలిగే ఆనందం అనిర్వచనీయం.

దేనినైతే ఇప్పుడు మనం సంతోషాన్నిచ్చే జీవిత ప్రయోజనం అని అంటున్నామో అది మన జీవితాంతం పోరాడి సాధించాల్సినది అని మాత్రం అనుకోనవసరములేదు. ఇవి ఏరోజుకారోజు సాధించదగిన చిన్న చిన్న పనులు మాత్రమే అయ్యుండొచ్చు కూడా. ఉదాహరణకి, నేను ఈ ఉపన్యాసమో, వ్యాసమో, మీరేమనుకుంటే అది, వ్రాయడానికి కూర్చునే ముందు నా ప్రయొజనం నా చుట్టు ఉండేవాళ్ళకి, సంతోషంగా ఉండడానికి చేసే ప్రయత్నంలో, నాకు తెలిసిన ధృక్పదాన్ని తెలియ పరచడమే. ఈ వ్యాసం వ్రాయడానికి నేను వెచ్చించే ప్రతిక్షణం నాకు సంతోషాన్ని అందించింది.

**విసుగుదల భారంగా తోస్తుంది:**

'ఎన్ ఐడిల్ బ్రేఇన్ ఇజ్ ద డెవిల్స్ వర్క్షాప్' అని వింటూనే ఉన్నాము. కారణం లేకుండా అనలేదీమాట అనిపిస్తుంది. ప్రతి పదము అనువదించలేదు కాని 'ఖాళీగా ఉన్న బుర్ర పనికిమాలిన ఆలోచనలకు నిలయం లాంటిది ' అని అర్ధమవుతుంది అందరికి. పని వలన కాదు, పనిలేక ఒకొొకసారినీరసించిపోతాము. బహుశ అది మానసిక నీరసం అయి ఉంటుంది.

ప్రతిరోజు ఉదయాన్నే లేచి పరుగు పరుగున ఉద్యోగాలకి వెళ్ళి, సాయంత్రం వరకు కుర్చీకతుక్కుని పని చేసి, తోటకూర కాళ్ళలాగ వాలిపోయి ఇంటికి రావడాన్నే పని అని అనరు. ఈ పరుగులో ప్రతినిత్యం పాల్గొన్న వాళ్ళని మాత్రమే 'వర్కింగ్ మెన్ అండ్ ఉమెన్ ' అని అనరు. ఎవరైతే తమ బుర్రలను పనికివచ్చే ఆలోచనలతో పోషిస్తూ, ఆ ఆలోచనలు కార్యరూపాం దాల్చడానికి ప్రయత్నిస్తారో, వారంతా పనిమంతులే, సంతోషంగా ఉండడానికి అర్హులే.

**అవధులు మీరని ఆపేక్షలు:**

మనమాశించినట్లు జరగకపోతే నిరాశచెందడం సహజం. ఇది స్నేహితుల విషయంలో కావచ్చు, మన వృత్తిలో కావచ్చు, ఆర్థిక వ్యవహారాల్లో కావచ్చు, అంతెందుకు మనం తీసుకునే ఆహార విషయంలో కూడా నిరాశపడతాం. ఇలా ఎందుకు జరుగుతుందంటే మన ఆపేక్షలకు మన వాస్తవ పరిస్థితులకు మధ్య సఖ్యత లేకపోవడమే.

మనమందరం ఆశాపరులమే. ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కలలుగంటాము. కానీ మన కలలు, కోరికలు, అవధులు మీరకుంటే మనము ఎదురుచూసే సంతోషం ఎంతో దూరంలో ఉండదు. ఆకస్మికంగా మన జీవితాల్లో అద్భుతాలు జరగాలని కాకుండా, సహనంతో, దీక్షతో జీవితాన్నెదుర్కోవడంలో విజయం సాధించుతామని నమ్మగలగాలి.

**సమర్థత సార్థకతల మధ్య దూరం:**

ఆల్బెర్ట్ ఐన్స్టైన్ ఏమన్నారంటే,' ప్రతి ఒక్కరూ మేధావియే, కానీ ఒక చేప యొక్క సమర్థత అది ఒక చెట్టునెక్కగలగటాన్ని బట్టి నిర్ణయిస్తే, అది జీవితాంతం ఒక అసమర్థురాలిననే అనుకుంటుంది.'

మనమందరం ఈ విషయాన్ని మన జీవితాలకి కూడా అన్వయించుకోవాలి. అన్నిటికంటే ముందు మనయొక్క విలువని మనం తెలుసుకోగలగాలి. 'మన జీవిత ప్రయోజనం' అని అనుకున్నాము కదా, అదే మన విలువ. మనం మాత్రమే చెయ్యగలిగినది. మీరొక గొప్ప స్నేహితుడో, స్నేహితురాలో, భార్యో, భర్తో, తల్లో, తండ్రో, కూతురో, కొడుకో అయి ఉంటారు. మీకున్న యే విలువైతే మిమ్మల్ని ఆ 'గొప్ప' అనే స్థానంలో కుర్చొబెట్టిందో అదే మీ జీవిత ముఖ్య ప్రయోజనం. ఆ గొప్ప అనే స్థానం నుండి సాధారణ స్థానంలోకి పడిపోకుండా మీ ప్రయోజనాన్ని మీరు తెలుసుకున్నప్పుడు సంతోషం మీ సొంతమవుతుంది.

ఉదాహరణకు, మన తోటివారికి అవసరమైనప్పుడు ఒక మంచి సలహాను ఇవ్వగలిగే సమర్థత మనకున్నప్పుడు, అది తప్పకుండా ఇవ్వవలెను. ఏదైనా ఒక పని చెయ్యగలిగి చెయ్యలేనప్పుడు మనసుకు చాల అశాంతిగా ఉంటుంది. అందుకనే మన సమర్థతకు సార్థకతకు మధ్య దూరాన్ని తగ్గించే ప్రయత్నంలో మనమెంతో సంతోషాన్ని పొందుతాము.

అవును! సంతోషం అనేది వ్యక్తిగత అనుభవమే. ఒకరికి సంతోషం కలిగించే విషయం మరొకరిపై ప్రభావం చూపించకపోవచ్చు. అందుకేనేమో అమెరికా యొక్క డిక్లరేషన్ ఆఫ్ ఇండిపెండెన్స్ చాకచక్యంగా చెప్పిన మాటలు - జీవితము, స్వేచ్ఛ మరియు సంతోషం వెంబడి పయనము అనేవి మనిషికి రద్దు చేయలేని హక్కులు. సంతోషం  నా జన్మ హక్కు అని యెవరిని అడగలేము. సంతోషాన్ని వెంబడించడం మాత్రమే మనకు దక్కిన హక్కు.

ఆందుకే, మిత్రులారా, మన సంతోషాన్ని మనమే నిర్వచించుకొని, దాన్ని వెంబడిద్దాం. ఆ ప్రయత్నంలో మన జీవిత ప్రయోజనం కూడా మనకి అర్థమవుతుంది !

Y2 Academy
Action Achievement Advancement 1995

8659 Baltimore National Pike,
Ellicott City, MD 21043
**Phone:** (443) 574 5249
**Email:** ellicottcity@y2academy.com
http://www.y2academy.com/

Paradise Biryani Pointe

**Paradise Biryani Pointe**
6400 Baltimore National Pike
Catonsville, MD 21228
**Phone**: 410-747-0080

**Job Guaranteed QA Training**

BvENJ Technologies

- $500 Only
- Job Guaranteed
- QA Training Manual
- Automation (QTP)
- Selenium
- Mobile Testing

**BvenJ Technologies**
Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

Chutney
Fine Indian Cuisine

**Chutney Indian Restaurant**
9400 Snowden River Pkwy, Columbia, MD 21045
Ph: 410-381-3600 | Fax: 410-381-1709
http://chutneymd.com

NRI Desi Charms

DESI CHARMS NRI
Classifieds and Vendor promotional website
**Phone:** 571-888-1800
**Email:** info@nridesicharms.com
https://www.nridesicharms.com

FREETOWN ANIMAL HOSPITAL

**Phone**: (410) 531-8070

**Hickory Ridge Village Center**, 6470 **Freetown Rd** # 240, **Columbia**, **MD** 21044
www.freetownanimalhospital.com

XTM
UNFOLD THE POWER OF EXCELLENCE

Phone: 877-525-9486
Email: contact@xprotege.com
http://www.xprotege.com/

OpenBox SOLUTIONS, INC.

2890 Carpenter Road, Suite# 2000
Ann Arbor, MI 48108
Phone: 734-975-1313
hr@OpenBoxSolutions.com
http://www.openboxsolutions.com

kw KELLERWILLIAMS. INTEGRITY
3290 North Ridge Rd, Ste. 150, Ellicott City, MD 21043
Kiran Kumar
REALTOR®
Office: 443-574-1600
Cell: 410-979-0856 • Fax: 443-574-1696
Email: kiran0506@yahoo.com
Each Office is Independently Owned and Operated



GODAVARI
Truly South Indian

Godavari
9011 Gaither Rd,Gaithersburg, MD 20877
Phone: 301-977-8600
Email: md@godavarius.com


Telligen Tech
Information Technology Services
- ✓ Data Warehousing
- ✓ Application Development
- ✓ Project Management
- ✓ Business Intelligence
- ✓ Identity and Access Management

Telligen Tech
2740 Airport Drive, Suite 190, Columbus OH 43219
Phone: (614) 934-1554 | Fax : (614) 934-1001
http://www.telligentech.com

SSRK TECHNOLOGIES

Phone: 443-330-2131
Email: hr@ssrktechnologies.com
http://www.ssrktechnologies.com

# TAM వంటిల్లు



## స్టఫ్డ్ బెండకాయలు

- నూకల కొండల్

(1 కప్పు = 250 మిల్లీ లీటర్లు)

### ముఖ్యమైన పదార్థాలు:

- 200 గ్రాములు బెండకాయలు (20-25 చిన్నవి)
- వేయించడానికి నూనె
- 0.5 టీ స్పూను ఆవాలు
- 0.5 టీ స్పూను పసుపు
- ఒక చిటికెడు ఇంగువ
- తురిమిన కొత్తిమీర (అలంకరణకు)

### లోపల కూరడానికి మసాలా

- 2 లేదా 3 చిన్నుల్లి, లవంగాల ముక్కలు
- 0.25 కప్పు తురిమిన కొత్తిమీర
- 0.25 కప్పు వేయించిన వేరుసెనక్కాయలు
- 1 - ముక్కలు చేసిన పచ్చి మిరప

### మసాలాలో ఇతర పదార్థాలు

- 0.25 కప్పు కొబ్బరి తురుము
- 0.5 టీ స్పూను జీలకర్ర పొడి
- 0.5 టీ స్పూను గరం మసాలా
- 0.5 టీ స్పూను నిమ్మకాయ రసం
- 0.5 టీ స్పూను పంచదార
- కావలసినంత ఉప్పు

1. చిన్న మంట మీద, వేరుసెనగ కాయలు కరకర లాడేట్లు వేయించి, ఆరనివ్వండి.



2. బెండకాయలు నీటిలో ఒకటికి రెండు సార్లు కడిగి, ఆరనివ్వండి. ఆరాక పొడి గుడ్డతో తుడవండి.





3. బెండకాయ తొడిమెలు కోసి ఒక పక్కన పెట్టండి.



4. మిక్సీలో వేరుశెనగకాయలు, పచ్చి మిరపకాయలు, 2 లేదా 3 తురిమిన వెల్లుల్లి, కొత్తిమీర వేయండి. బాగా నలిగేలా మిక్సీ వేసి అందులో మంచి నీరు కలిపి పక్కన పెట్టండి.



5. ఒక గిన్నెలో మిక్సీలో నుంచి తీసిన పదార్ధానికి 0.25 కప్పు కొబ్బరి తురుము, 0.5 టీ స్పూను జీలకర్ర పొడి, 0.25 కప్పు తురిమిన కొత్తిమీర, 2 టీ స్పూను గరం మసాలా, 0.5 టీ స్పూను నిమ్మకాయ రసం, 0.5 టీ స్పూను పంచదార, కావలసినంత ఉప్పు కలపండి.



6. చేతితో ఈ పదార్ధాలన్నీ కలపండి.

7. ఈ కలిపిన పదార్థాన్ని కొంచెం కొంచెం ఒక్కొక్క బెండకాయలో సన్నగా కోసి కూరండి.



8. ఒక వేయించే పాత్రలో 3 టీ స్పూన్ల నూనె వేసి కొంచెం వేడి అవ్వగానే 0.5 టీ స్పూను ఆవాలు వేయించండి. మంట చిన్నగా పెట్టి 0.5 టీ స్పూను పసుపు, ఒక చిటికెడు ఇంగువ కలపండి.



9. మసాలా కూరిన బెండకాయలు నూనెలో చిన్నగా వేయించి పైన మూత పెట్టండి.

10. కొంతసేపటి తరువాత మూత తీసేసి ఇంకొంచెం సేపు దోరగా వేయించండి.



11. తురిమిన కొత్తిమీర పైన చల్లి...అందంగా తయారైన మీ వంటకాన్ని ఇంటిల్లిపాదీ ఆస్వాదించండి !!



# అమ్మ

నాలుకపై నడయాడే తొలి పలుకు అమ్మ

కనుపాపకు కనిపించే తొలి మూర్తి అమ్మ

షరతులు వర్తించని ప్రేమకు రూపం అమ్మ

అలుపనేది లేని అవిశ్రాంత శ్రామికురాలు అమ్మ

మన బాగోగులే తన భోగాలుగా జీవించేది అమ్మ

మన విజయాలకి తొలి తప్పెట అమ్మ


**అమ్మంటేనే కమ్మదనం...ఇది నిజం..అనుదినం..**

HAPPY MOTHER's DAY

# TAM Patrika CROSSWORD
# July 2017

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the rights to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**



**ACROSS:**

1. U.S State with Highest Median HouseHold Income (8)
6. French Fries are made from it (6)
8. The brother of your father or mother (5)
10.Having the status of a king or queen (5)
11.Clear (5)
12. Not Theory (9)

**DOWN:**

2. Praise expressed by clapping
3. An Inclination (4)
4. Person who makes a gift of property (5)
5.Uppercase (7)
7.One of the endangered Animal (5)
9.An informal conversation (4)


Call: 443 620 DECO
SS EVENT DECORS
Affordability | Sensational | Eye-Popping Décor
Balloon, Fabric & Flower Decorations for any Event
BIRTHDAY PARTIES
BABY SHOWERS
KIDS PARTIES
ANNIVERSARIES
WEDDINGS
BRIDAL SHOWERS
RECEPTIONS
COMMUNITY EVENTS
Contact us at : sseventdecors@gmail.com


BEST BRAINS
ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK
Abacus
Maths
English
G.K
ROCKVILLE
301-744-0000
ELLICOTT CITY
410-698-1700
AS LOW AS $79 per month
GERMANTOWN
301-540-3330
OWINGS MILLS
410-324-3000
https://www.bestbrains.com


ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE
ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE


PerigonSoft
✓ IT Staffing
✓ Software Development
✓ Application Maintenance
✓ QA Testing
✓ Software Re-Engineering
✓ IT Training
PerigonSoft
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com


TRIGINT SOLUTIONS
✓ IT Consulting
✓ Business Process Mgmt.
✓ IT Training
✓ Quality Assurance
TRIGINT Solutions
22D Montgomery Village Ave, Gaithersburg, MD 20879
Office: (240) 654-5757 | Fax: (410) 649-5261
Email : info@trigintsolutions.com
www.trigintsolutions.com


Phone: (301) 474-9600
BUSINESSINTEGRA
TOGETHER » IT IS DONE
6550 Rock Spring Dr #600,
Bethesda, MD 20817
www.businessintegra.com

# Our Proud Sponsors

PACE
COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

**PACE Computer Solutions, Inc**

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone:** (443) 539-0290
**Fax :** (443) 539-0292
**Email**: info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- Portals
- Data Analytics
- Big Data Intake & Mining
- Analytics & App Development
- SOA & Systems Integration
- BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services

**POLAR IT**

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com

Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Rakesh Madhav
Cultural


Bhagath Yarlagadda
Food Committee


Sombabu Mullapudi
Membership Promotion


Vamshi Reddy Ingu
Public Relations


Kalyani Sunki Reddy
Event Management


Kotla Thippareddy
Sports


Kiran Talluri
Election


Swathi Ranga
Decoration/Stage


Prasad Cherekar
Social Media


Madhavi Kaipa
Financial Audit


Shyamala Tirunagari
Hospitality


Sujatha Srinivas
Holiday Camps


Janaki Bhogineni
Immigration


Apparao Pathuri
Education/Telugu


Smitha Bodepudi
Volunteering Services


Harish Kukatla
Team Square/Emergency


Raj Reddy Yaramala
By-laws


Kiran Kumar Chandra
Technology/Web


Srinadh Kandru
Facility Services


Kondal Nookala
Community Services


Srinivas Yalamanchili
Transportation Services


Vijay Aluru
Awards Committee


Vasavi Kaza
Business Networking


Udaya Mugada
Publicity / Marketing

# EXECUTIVE COMMITTEE

**TAM Patrika**

Naga Prasad Ganapaneni - Co-chair

**Cultural**

Anu Oruganti - Co-chair

**Food**

Jitendra Chivukula - Co-chair

**Membership Promotion**

Siva Vasireddy - Co-chair

**Public Relations**

Srinivas Raju Rudraraju – Co-chair

**Event Management**

Sainath Bandari - Co-chair

**Sports**

Mrudula Mallina – Co-chair

Ramakrishna Gangavarapu - Co-chair

Ramarao Tulluri - Co-chair

**Election**

Srinivas Pigilam - Co-chair

**Decoration/Stage**

Srujana Nadella - Co-chair

**Immigration**

Prasad Cherekar - Co-chair

**Education/Telugu promotion**

Swathi Kuditipudi – Co-chair

**Volunteering Services**

Chandra Chilamakurthy – Co-chair

Harsha Peramaneni – Co-chair

Ram Sista - Co-chair

**Community Services**

Bharath Vatti - Co-chair

**Facility Services**

Kishore Korrapati - Co-chair

**Transportation Services**

Vasu Putta - Co-chair

**Awards Committee**

Shafi  Syed- Co-chair

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము (http://www.tamaryland.org/tam-patrika-details.html).

ఇక నుంచి TAM పత్రికను ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ ముందుకు తీసుకు రావాలని నిశ్చయించాము. దీనికి మీ అందరి సహకారం మేము కోరుకుంటున్నాము. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్ము వెన్నంటి ప్రొత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవి, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రొత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org

TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్**